ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
మంగళవారం | 11 మార్చి, 2025 | పేజీలు : 08

## సావిత్రిబాయిపూలే ఆశయాల కోసం పని చేయాలి



**ప్రజాపక్షం / నల్లబెల్లి :** సావిత్రిబాయిపూలే ఆశయాల కోసం ప్రతి ఒక్కరు పని చేయ్యాలని బిసి హక్కుల సాధన సమితి జిల్లా కార్యదర్శి చింతికింది కుమారస్వామి కోరారు. సోమవారం వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రం లోని గ్రామ పంచాయతీ అవరణలో సావిత్రిభాయిపూలే వర్ధంతి బిసి హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్బంగా చింతకింది కుమారస్వామి మాట్లాడుతూ అగ్రకుల బ్రహ్మణీయ మనువాద సమాజంలో స్త్రీలకు చదువుకునే అర్హత లేదు ప్రత్యక్ష బానిసత్వం ,దోపిడి అణిచివేతకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యం చేసిన వ్యక్తి సావిత్రిబాయిపూలే అని అన్నారు . ఈ కార్యక్రమంలో తడుక అశోక్‌గౌడ్ ,బూస కుమారస్వామి ,మేడిపెల్లి రాజు ,నన్నెసాహెబ్ ,రవి ,సుదర్శన్ ,వేణు తదితరులు పాల్గొన్నారు .

## విద్యార్థిని పరీక్షా కేంద్రానికి తరలించిన కానిస్టేబుల్





**ప్రజాపక్షం/నెక్కొండ:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని నెక్కొండ తండా ప్రాంతంలో ఉన్న ఆదర్శ పాఠశాలలో ఇంటర్మీడియట్ పరీక్ష రాస్తున్న విద్యార్థి నెక్కొండ కే.సముద్రం వెళ్లే ప్రధాన రహదారి దగ్గర ఆటో కోసం నిరీక్షిస్తున్న విద్యార్థిని గమనించిన కానిస్టేబుల్ తిరుపతి తన ద్విచక్ర వాహనంపై పరీక్షా కేంద్రానికి తీసుకువెళ్లడం జరిగింది. దీంతో పోలీసు తిరుపతిని పలు వర్గాల ప్రజలు అభినందించారు. ఈ మధ్యకాలంలో పోలీసులు జిల్లా వ్యాప్తంగా తమ ఉదార స్వభావాన్ని, ప్రజలతో మమేకమై చేస్తున్న పలు కార్యక్రమాలు జిల్లా ప్రజల ప్రశంసలు పొందుతున్నారు.ం



## రామతీర్థం బ్రిడ్జి నుంచి పాపన్నపేట వరకు అప్రోచ్ రోడ్

### యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు 200 కోట్లు మండలంలో స్కిల్ యూనివర్శిటీ

**ప్రజాపక్షం/పాపన్నపేట:** మెదక్ కామారెడ్డి జిల్లాలను కలుపుతూ మంజీరా నదిపై రామతీర్థం శివారులో నిర్మించిన బ్రిడ్జ్ కు పాపన్నపేట వరకు అప్రోచ్ రోడ్ మంజూరు చేయిస్తానని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. సోమవారం పాపన్నపేట మండల పరిధిలోని ముద్దపూర్, గ్రామ శివారులో నూతనంగా నిర్మించిన ముత్యాల పోచమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమనికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, మెదక్ నియోజకవర్గ రామాయంపేటలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు 200 కోట్లు మంజూరు అయ్యాయి అన్నారు. విద్య వైద్య పరంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు అంతర్జాతీయ స్థాయిలో విలువలతో 26 ఎకరాల విస్తీర్ణంలో పాఠశాలను ఏర్పాటు చేసుకోనున్నట్లు దీంతో 2600మంది విద్యార్థులు విద్యను

తరువాయి 2లో

## 24గంటలూ అందుబాటులో ఉంటూ సేవలందిస్తాం




వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతన పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్

**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** నిరంతరం ప్రజలకు సేవలదిస్తూ 24 x 7 ప్రజలకు అందుబాటు లో వుంటామని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ తెలిపారు. రాష్ట్ర ఉత్తర్వుల మేరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతన పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. సోమవారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ కమిషనరేట్ కార్యాలయమునకు చేరుకున్న నూతన పోలీస్ కమిషనర్‌కు డిసిపిలు,అదనపు డిసిపిలు పుష్పాగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు. అనంతరం సాయుధ పోలీసు గౌరవవందనం స్వీకరించిన అనంతరం నూతన పోలీస్ కమిషనర్‌గా పూర్వ సిపి అంబర్ కిషోర్ ఝూ నుండి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్బంగా అంబర్ కిషోర్ ఝూ నూతన పోలీస్ కమిషనర్ పుష్పాగుచ్చాలను అందజేసి అభినందనలు తెలియజేసారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నూతస పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వంద శాతం శాంతి భద్రతలను కాపాడుతామని, ప్రజలకు పోలీసులపై నమ్మకం కలిగే విధంగా ఇరువై నాలుగు గంటలు ప్రజల కొసం పనిచేస్తామని, ప్రధానంగా నేరాల నియంత్రణతో పాటు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణకై కృషి చేస్తామని, ప్రస్తుతం పోలీసులు ఎదుర్కోంటున్న సవాళ్ళు అయిన సైబర్ క్రైం, మత్తు పదార్థాల కట్టడితో పాటు మత్తు పదార్థాల వినిగయోగించేవారు, విక్రయించేవారి పట్ల కఠినంగా వ్యవహరించబడుతుందని, ముఖ్యంగా మహిళల భద్రత పై ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుందని. రాబోవు రోజుల్లో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీసులను మరింత బలోపేతం చేయడం జరుగుతుందని నూతన పోలీస్ కమిషనర్ తెలిపారు. అనంతరం నూతనంగా బాధ్యతలు చేపట్టిన వరంగల్ పోలీస్ కమీషనర్ సన్‌ప్రీత్ సింగ్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకోని పుష్పాగుచ్చాలను అందజేసి అభినందనలు తెలియజేసిన వారిలో డీసీపీ లు షేక్ సలీమా, రాజ మహేంద్ర నాయక్, అంకిత్ కుమార్, ఏ. ఎస్పీ చైతన్య, అదనపు డీసీపీ లు రవి, సురేష్ కుమార్ తో పాటు వరంగల్ పోలీస్ కమిషనరేట్ చెందిన ఏసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఆర్.ఎస్.ఐలు ఇతర విభాగాలకు చెందిన పోలీస్ అధికారులు సిబ్బంది వున్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్

**ప్రజాపక్షం/ హనుమకొండ**

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ బాలికల జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సోమవారం సందర్శించారు. ఈ పరీక్ష కేంద్రంలో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఏర్పాట్లను గురించిన వివరాలను స్థానిక అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రంలో పరీక్ష జరుగుతున్న తీరును కలెక్టర్ తనిఖీ చేశారు. పరీక్షకు హాజరైన విద్యార్థుల సంఖ్య వివరాలను, పరీక్షల నిర్వహణకు సంబంధించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కొనసాగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షలను పరీక్షా కేంద్రంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు.

ప్రజావాణి వినతుల పరిష్కారానికి చర్యలు

హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు సమర్పించిన వినతులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు 114 వినతులను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి లకు అందజేశారు. తమ సమస్యలను పరిష్కరించాలని వినతులు అందజేసిన ప్రజలు జిల్లా కలెక్టర్, అధికారులను

తరువాయి 2లో



# అభివృద్ధి పాలన పురోగతికి దిక్సూచిగా ఎమ్మెల్యే గండ్ర

కాంగ్రెస్ పార్టీ చిట్యాల టౌన్ అధ్యక్షుడు బుర్ర లక్ష్మణ్ గౌడ్



**ప్రజాపక్షం/చిట్యాల:** ప్రజాసేవ అంటే మక్కువగా అభివృద్ధి అంటే హక్కుగా నిరంతర శ్రామికుడు ప్రజాసేవకుడు భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణ రావు అని చిట్యాల కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు బుర్ర లక్ష్మణ్ గౌడ్ అన్నారు. బుర్ర లక్ష్మణ్ గౌడ్ సోమవారం మండల కేంద్రంలో మాట్లాడుతూ, గండ్ర సత్తన్న భూపాలపల్లి ఎమ్మెల్యేగ గెలుపొందినుండి చిట్యాల మండలం అభివృద్ధి కోసం కోట్ల రూపాయలు వెచ్చించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నాడని, గత ప్రభుత్వంలో భారీ వర్షాలకు గండ్లు పడి తెగిపోయిన చెరువులను అంటి ముట్టనట్టుగా గత పాలకులు వ్యవహరించారని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత స్థానిక ఎమ్మెల్యే రైతుల పంట పొలాల కోసం యుద్ధప్రాతిపాదికగా ప్రభుత్వం నుండి కోట్ల నిధులు తీసుకొచ్చి రాత్రింబవళ్లు తేడా లేకుండా కాంట్రాక్టర్లతో చెరువులను మరమ్మత్తులు చేయించి పునరుద్ధరించి రైతుల పంటలకు నీరు అందించే విధంగా కృషి చేశాడని, రోడ్లనిర్మాణం, ప్రభుత్వ భవన నిర్మాణాల కోసం, దేవాలయాలు, విద్య, వైద్యం అభివృద్ధి కోసం సంక్షేమ పథకాలు, పలు రంగాలలో ఎన్నో రకాల అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని, ప్రజాసేవ అంటే ప్రతిరోజు భరితపిస్తూ ప్రభుత్వము నుండి మాటలతో కుస్తీ పడుతూ ఎన్నో నిధులు మండలానికి సమకూర్తున్నారని కొనియాడారు. ఎమ్మెల్యేగ గెలిచిన నుండి నాణ్యమైన రాజకీయాలతో సేవలందిస్తూ ప్రజలకు రాత్రి పగలు అనే తేడా లేకుండా పాలకుడిగా కాకుండా సేవకుడి గానే ఉండుకుంటూ ప్రజా జీవితంలో ఎక్కడ కూడా అవినీతికి తావియకుండా ప్రజాసేవ అంటే మక్కువగా అభివృద్ధి అంటే హక్కుగా పనిచేస్తున్నాడన్నారు. చిట్యాల లో ఎలాంటి అవినీతి రాజకీయాలకు తావివ్వకుండా ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో వర్గ విభేదాలు లేకుండా ప్రజలతో సమన్వయంగా ఉంటూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేస్తు పేదవారికి సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తానని బుర్ర లక్ష్మణ్ గౌడ్ తెలిపారు.

## ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి)



కోరారు. వివిధ సమస్యలపై ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందజేసిన వినతులను సంబంధిత శాఖల అధికారులు త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లా రెవెన్యూ అధికారి వైవి. గణేష్, జిల్లా గ్రా మీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, హనుమకొం డ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కె. నారాయణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

## రామతీర్థం బ్రిడ్జి నుంచి పాపన్నపేట వరకు అప్రోచ్ రోడ్

(మొదటి పేజీ తరువాయి)

అభ్యసించనున్నట్లు తెలిపారు. మండలంలో అంతర్జాతీయ స్థాయిలో స్కిల్ యూనివర్శిటీ ఏర్పాటు చేస్తామని అన్నారు. ముద్ధపూర్ గ్రామ శివారు రెండు బ్రిడ్జిలతో పాటు ఆలయం వరకు సీసీ రోడ్డు, బోరుబావి మంజూరు చేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్ రావు కు గ్రామస్థులు సన్మానించారు. ఆయన వెంట ప్రశాంత్ రెడ్డి, శ్రీకాంత్ అప్ప, త్యార్ల రమేష్, మండల పార్టీ అధ్యక్షుడు గోవింద్ నాయక్, మాజీ ఎంపీటీసీ ఆకుల శ్రీనివాస్, మాజీ కో ఆప్షన్ సభ్యులు గౌస్, నరేందర్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, మల్కప్ప, సంగప్ప, ఆంజనేయులు, అంజయ్య, తదితరులు ఉన్నారు.

## సిఎం సభను విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** ఈనెల 16న జరిగే సీఎం రేవంత్‌రెడ్డి సభను విజయవంతం చేయాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంచాల ఎల్లయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల ఐలయ్య అన్నారు. సోమవారం స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాల మేరకు జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి నియోజకవర్గానికి రూ.800కోట్ల నిధులతో అభివృద్ధి పనులను ప్రారంభిస్తారన్నారు. స్టేసన్‌ఘనపూర్ పరిధిలోని శివునిపల్లిలోని పాలకుర్తి రోడ్డులో జరిగే బహిరంగ సభలో సిఎం పాల్గొంటారని కావున మండలంలోని నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. పీఏసీఎస్ చైర్మన్ తీగల కరుణాకర్, మండల యూత్ అధ్యక్షులు రాజేందర్, నాయకులు రమాదేవి, మాజీ ఎంపీపీలు, మాజీ మార్కెట్ చైర్మన్‌లు, మాజీ జెడ్పీటీసీలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవాలి

వరంగల్ షీటీం ఎస్ఐ విద్యాసాగర్




**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** పాఠశాలలు, కళాశాలల్లోని విద్యార్థులు, యువత మహిళల పట్ల దాడులపై, సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవాలని వరంగల్ షీ టీం ఎస్ ఐ విద్యాసాగర్ అన్నారు. వరంగల్ పోలీసు కమీషనర్ ఆదేశాల మేరకు సోమవారం షీటీమ్ వరంగల్ పట్టణంలోని కాకతీయ పారామెడికల్ కాలేజీలో మహిళపై హింస, డ్రగ్స్, సైబర్ నేరాలపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. షీ టీమ్ సైబర్ నేరాలపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి స్కూల్ కాలేజీలలో చదువుకునే విద్యార్థులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలని, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దని, బ్యాంక్ ఖాతా, ఎటిఎం కార్డ్ వివరాలు, ఒటిపి వివరాలు ఇతరులకు తెలపవద్దని, అపరిచితులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దని, మెసేజ్‌లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దని అన్నారు.సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. మహిళపై వేధింపులకు 100కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు. ఎవరైనా ఆకతాయిలు ఆడపిల్లలను, మహిళలను వేధింపులకు గురి చేస్తే వరంగల్ షీ టీం ఫోన్ నెంబర్ 8712685142 కి సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయవద్దని, వ్యక్తిగత ఫోటోలను వాట్సాప్ డి.పి లుగా పెట్టుకోవద్దని చెప్పారు. మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చేయవద్దని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దని, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడిపి ట్రాఫిక్ రూల్స్ ను అతిక్రమించవద్దని అన్నారు. యువత లోన్ యాప్‌లకు దూరంగా ఉండాలని, పుట్టిన.తేదీలను, ఫోన్ నెంబర్లను పాస్వర్డ్‌గా పెట్టుకోవద్ధని సూచించారు. సామాజిక మాధ్యమాలకు రక్షణగా బలమైన పాస్వర్డ్లు పెట్టుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాకతీయ పారామెడికల్ కళాశాల సిబ్బంది, షీ టీమ్ హెడ్ కానిస్టేబుల్ సూర్యనారాయణ, మహిళా కానిస్టేబుల్ పూర్ణ ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏళ్లు గడిచినా వరద కాలువలను పూర్తిచేయడంలో విఫలం

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ



**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** ఉప్పుగల్లు రిజర్వాయర్ నుండి పాలకుర్తి రిజర్వాయర్ వరకు వెళ్లే వరద కాలువను త్వరితగతిన పూర్తిచేసి రైతుల పంట పొలాలకు నీరందించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. సోమవారం మండలంలోని తిమ్మంపేట గ్రామశివారులోని వరద కాలువను, టీబీ తండా గ్రామంలోని రైతు దస్రు ఎండిన పంట పొలాలను, బోరుబావులను, మండలంలోని తమ్మడపల్లి జి గ్రామంలో ఎండిన పంట పొలాలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 16న జరిగే బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి మండలంలోని వరద కాలువలను ఎపుడు పూర్తి చేసి రైతు పంట పొలాలకు నీరందిస్తారో సమాధానం చెప్పాలన్నారు. ప్రభుత్వం వెంటనే పంట పొలాలను పరిశీలించి ఎండిన ప్రతి పంట పొలానికి ఎకరం చొప్పున రూ.50వేలు నష్టపరిహారం అందించాలన్నారు. లేదంటే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండీ అబ్బాస్, సీపీఎం జిల్లా కార్యదర్శి కనకారెడ్డి,జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి రాజు, రాపర్తి సోమయ్య, సింగపురం రమేష్, బొట్ల శేఖర్, అహల్య, సీపీఎం మండల కార్యదర్శి గుండెబోయిన రాజు, మండల కమిటి సభ్యులు కాట సుధాకర్, వడ్లకొండ సుధాకర్, నల్లతీగల శ్రీను, యాతం సమ్మయ్య, సీపీఎం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎండిన వరిపంటకు ఎకరాకు రూ.50వేలు అందించాలి

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** జిల్లాలో సాగునీరు అందించడంలో విఫలమై 40శాతం వరిపంటలు ఎండిపోయినా ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని, ఎండిన వరిపంటకు రూ.50వేల నష్టపరిహారం అందించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. సోమవారం జిల్లాలో పర్యటించిన ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 16న సీఎం రేవంత్‌రెడ్డి జిల్లాలోని స్టేషన్‌ఘనపూర్‌కు రాకముందే ప్రతి రైతుకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు మహ్మద్ జహంగీర్, జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సింగారపు రమేష్, రాపర్తి రాజు, ఇర్రి అహల్య, బొట్ల శేఖర్, జిల్లా కమిటి సభ్యులు చంచు యుగేందర్, జోగు ప్రకాశ్, తదితరులు పాల్గొన్నారు.

## ఇవిఎం స్ట్రాంగ్ రూములను తనిఖీ చేసిన కలెక్టర్




**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులో హనుమకొండ జిల్లాకు సంబంధించిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్లు ( ఈవీఎంలు) భద్రపరచగా హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సోమవారం అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ నిర్వహించారు.. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే త్రైమాసిక సాధారణ తనిఖీలలో భాగంగా ఈవీఎం స్ట్రాంగ్ రూములను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూముల వద్ద ఏర్పాటు చేసిన భద్రత, సీసీ కెమెరాలు, రికార్డుల నిర్వహణ, తదితర రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. స్ట్రాంగ్ రూములలో భద్రపరిచిన ఈవీఎంలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, ఎన్నికల విభాగం నాయబ్ తహసిల్దార్ విఠలేశ్వర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈవి శ్రీనివాస్ రావు , శ్యాంసుందర్, సయ్యద్ ఫైజల్లా, తదితరులు పాల్గొన్నారు.

## రిలయన్స్ టవర్ ఆపాలని కలెక్టర్‌కు వినతిపత్రం



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** మడికొండలో రిలయన్స్ టవర్ కి ఆనుకుని 10 మీటర్ల దూరంలో నిర్మిస్తున్న మరొక నూతన టవర్ ని ఆపివేయాలని మడికొండ డివిజన్ కాల్ వాసులు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. టవర్ వల్ల క్యాన్సర్ ,న్యూరాల జిస్ట్, అనేక వ్యాధుల బారి న పడడం జరుగుతుందని, గత కొంత కాలంగా అక్కడ టవర్ ఎంతో మంది ఆసుపత్రి పాలు అవ్వడం జరిగిందని, దానికి మళ్లీ దగ్గర్లో 20 మీటర్ల దూరంలో మరొక టవరు వేయడం జరుగుతుందని, తక్షణమేకాలనీ వాళ్లు స్పందించి హనుమకొండ కలెక్టరేట్ గ్రీవెన్స్ సెల్లో కలెక్టర్ వినతి పత్రం ఇచ్చారు. అనంతరం మునిసిపల్ కమిషనర్‌కు కూడా వినతి పత్రం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానికులు పోనగోటి వెంకట్ రావు, దండిగం తిరుపతి యాదవ్, కాడబోయిన రాజు యాదవ్, ఎండి యాకుబ్ పాషా, గడ్డం సుమన్,మెరుగు రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## గూడూరులో సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుక

**ప్రజాపక్షం/గూడూరు:** మహబూబాబాదరన జిల్లా గూడూరు మండల కేంద్రంలో మాత సావిత్రిబాయి పూలే 128 వ వర్ధంతి వుడుకలు ఘనంగా జరిగాయి.ఈ వేడుకను సామాజిక అధ్యయన వుదిక ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా సామాజిక అధ్యయన వేదిక రాష్ట్ర అద్యక్షుటు పొర్నాంది రామయ్య కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షుడు కత్తి స్వామి హాజరై పూలే చిత్రపటానికీ పూలమాలలు వేశారు.అనంతరం ఆయన మాటాలడుతూ సావిత్రిబాయి పేలే భారతీయ సంఘసంస్కర్త ఉపాధ్యాయిని రచయిత్ర అవే నిమ్మజాతి వర్గాల అభ్యున్నత కృషి చేసీన గోప్ప వీరవనిత భారతదేశ మొట్ట మొదటి బాలికల పాఠశాలను పారంభించిన ధీరశాలి సావిత్రిబాయి పూలే అన్నారు.నేటి యువత సావిత్రిబాయి పూలే మార్గంలో పయనించి ఉన్నత విద్యను అభ్యసించాలని ప్రజాసేవలో సామాజిక కార్యక్రమంలో భాధ్యత హోవించి ప్రజాభివృద్దికీ దోహదపడాలన్నారు.సమాజంలో జరుగుతున్న చెడు మార్గం నుండి మంచి మార్గనికీ బాటలు వేయాడానికీ నేటితరం యువత ముందుండాలని కోరారు.ఈకార్యక్రమంలో మోకాల వెంకన్న చుంచ బాలయ్య తదితరులు పాల్గోన్నారు.

# మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలని వినతి



**ప్రజాపక్షం/వెంకటాపురం(నూగూరు):** వెంకటాపురం మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలని కోరుతూ మండల అభివృద్ధికి కావాల్సిన పలు అంశాలతో కూడిన వినతిపత్రాన్ని తెలంగాణ నేతకాని సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు జాడి ఈశ్వర్ నేతకాని ములుగు జిల్లా కలెక్టర్‌కు సోమవారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకటాపురం మండలం అన్ని రంగాలలో అభివృద్ధికి చాలా వెనుకబడి ఉందని, కాలం మారుతున్న జనాభా పెరుగుతున్న మండల కేంద్రంలో ప్రజలు నానా అవస్థలు పడుతున్న గాని మండల కేంద్రం మాత్రం అభివృద్ధికి నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ నాయకులు, ప్రభుత్వ అధికారులు ఇకనైనా మండల అభివృద్ధి కొరకు పునరాలోచించాలని కోరారు. వెంకటాపురం మండల కేంద్రంలో పెట్రోల్ బంక్ నుండి ఉమారామలింగేశ్వర గుడి వరకు రోడ్డు విస్తరణ చేసి సెంట్రల్ లైట్ రోడ్ ఏర్పాటు చేయాలని, పరిశ్రమలు ఏర్పాటు చేయాలని, వెంకటాపురం మండలంలో ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీల విద్యార్థుల కోసం ప్రత్యేక రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేయాలని, మండల కేంద్రంలో అంబేద్కర్, కొమురం భీమ్ కమ్యూనిటీ భవనాలు ఏర్పాటు చేయాలని, వెంకటాపురం మండలంలో నడిచే ఇసుక క్వారీల ఆదాయం నుండి 80 శాతం నిధులు మండల అభివృద్ధికి వినియోగించాలని, మండల కేంద్రంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలని, చిన్న తరహా వ్యాపారస్తులకు, కూరగాయల వ్యాపారస్తులకు శాశ్వత కూరగాయల, జనరిక్ మార్కెట్‌ను ఏర్పాటు చేయాలని, మండలంలోని ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని, ఇల్లు లేని వారికి, గుడిసెలు, రేకుల ఇంటిలో ఉండే పేద వాళ్ళ అందరికి ప్రత్యేక బడ్జెట్ కేటాయించి డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వాలని, ప్రతి గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం యుద్ధ ప్రాతిపదికన అన్ని రోడ్లు పూర్తి చేయాలని, ప్రతి గ్రామంలో మంచినీటి కొరత లేకుండా చూడాలని, వరంగల్ నుండి మేడారం, ఏటూరునాగారం మీదుగా వెంకటాపురం వరకు రైల్వే లైన్ ఏర్పాటు చేయాలని కోరుతూ మండల అభివృద్ధిపై డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్‌కు అందించారు. వెంకటాపురం మండలాభివృద్ధి విషయంలో ఎంఎల్ఏ, రాష్ట్ర మంత్రులను త్వరలో కలుస్తానని, వరంగల్ నుండి మేడారం, ఏటూరునాగారం మీదుగా వెంకటాపురం వరకు రైల్వే లైన్ ఏర్పాటు కేంద్ర మంత్రులను కలుస్తానని తెలిపారు.

## స్వయం పరిపాలన దినోత్సవం వేడుకలు

**ప్రజాక్షం/గూడూరు:**మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం సీతానగరం పాఠశాలలో సోమవారం స్వయం పరిపాలన దినోత్సవం వేడుకలు జరిగాయి.విద్యార్థులు ఉపాద్యాయలు గా పాఠలు బోదించగా హెడ్మాస్టర్ వి అక్షయ ఎపాధ్యాయులుగా సీహెచ్ నీహారిక సీహెచ్ తన్సిక ఎన్ బాలు కృష్ణ మ్మవహరించారు.పిల్లలకు స్వయంగా పాఠలు బోధించడం వలన వారిలో భయం తొలిగి స్వచ్ఛపూరితంగా ఉంగారని అన్నారు.ఈకార్యక్రమంలో శ్రీలత తదితరులు పాల్గోన్నారు.

## స్థానిక సమస్యల పరిష్కారానికి పోరాటమే మార్గం

సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు సోమయ్య



**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:** స్థానిక సమస్యల పరిష్కారానికి పోరాటమే మార్గమని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు సూర్నపు సోమయ్య అన్నారు. మహబూబాబాద్ మున్సిపాలిటీ 16వ వార్డులో రాహుల్ నగర్ కాలనీలో ఆదివారం రాత్రి వివిధ పార్టీల నుండి 50కుటుంబాలు సూర్నపు సోమయ్య, సిపిఎం పట్టణ కార్యదర్శి బానోతు సీతారాం నాయక్, పట్టణ కమిటి సభ్యురాలు చాగంటి భాగ్యమ్మ ఆధ్వర్యంలో సిపిఎం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సూర్నపు సోమయ్య మాట్లాడుతూ కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకుస్థానిక మున్సిపాలిటీకి రావల్సిన నిధులు దారి మళ్ళించి సమస్యలు పరిష్కరించడంలో విఫలమయ్యాయన్నారు.కాలనీలో సరైన రోడ్లు, సైడ్ డ్రైన్స్ లేక ప్రజలు నిత్యం నానా అవస్థలు పడుతున్నారని, బిఆర్ఎస్ ప్రభుత్వం లోని ప్రజా ప్రతినిధులు అనేక సార్లు సమస్యలు చెప్పుకున్నా ఫలితం సూన్యమని అన్నారు. ఇప్పటికీ కాలనీ ప్రజలు త్రాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలు తక్షణమే అమలు చేయాలని, ఇండ్లు లేని నిరుపేదలకు తక్షణమే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, అర్హులకు పింఛన్లు ఇవ్వాలని ఆయన అన్నారు. కాలనీ సమస్యలు పరిష్కరించేంత వరకూ సిపిఎం పార్టీ మీ వెనకే ఉంటుందని, రాజీలేని పోరాటాలు నిర్వహిస్తుందని ఆయన బరోసా ఇచ్చారు. చెన్నెల్లి స్వామి, ఎడ్ల బిక్షపతి, బైరుమూళ్ళ రవి,జంగళ ఉమకళ, బంగి బిక్షం, అనుపర్తి మహేష్, పాశం రవి, దేవి, గోపి, వెంపటి యాకయ్య, నీరుడు వెంకటేశ్వర్లు, పూల ప్రవీణ్, మీసాల రమేష్ తదితరులు పార్టీలో చేరారు.

## గ్రామసభ తీర్మానానికి విలువ లేదా...?

మా బాధలు పట్టవా కరంటోళ్లకు

**ప్రజాపక్షం/నెక్కొండ:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో గత కొన్ని నెలల క్రితం విద్యుత్ సరఫరా గ్రామంలోని కొన్ని ప్రాంతాల్లో నెక్కొండ సబ్‌స్టేషన్ నుంచి తొలగించి పత్తిపాక సబ్ స్టేషన్కు కలిపారు. దీంతో ఆ ప్రాంత ప్రజలు నిత్యం విద్యుత్ సరఫరా లో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, మళ్లీ మాకు నెక్కొండ సబ్ స్టేషన్ నుండి గతంలో మాదిరిగా సరఫరా ఇవ్వాలంటూ ఆ ప్రాంత ప్రజలు గ్రామ పంచాయతీ పాలకవర్గం ముగిసిన అనంతరం జరిగిన అధికారులతో ఏర్పాటు చేసిన గ్రామసభలో గ్రామసభ దృష్టికి తెచ్చి ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. కానీ పరిస్థితి ఎప్పటిలాగే ఉంది. విద్యుత్ అధికారుల్లో ఎలాంటి స్పందన లేదు. దీంతో మళ్లీ గత వారం రోజుల క్రితం రెండోసారి జరిగిన గ్రామ సభలో సైతం నెక్కొండ పట్టణ ప్రజలు తీవ్రమైన అసంతృప్తి వ్యక్తం చేస్తూ మాకు పత్తిపాక సబ్ స్టేషన్ నుండి విద్యుత్ సరఫరా తొలగించి నెక్కొండ సబ్ స్టేషన్ నుండి విద్యుత్ అనుమతి ఇవ్వాలంటూ మళ్ళీ గ్రామ సభలో రెండవసారి తీర్మానం చేశారు. అధికారుల నుండి ఎలాంటి స్పందన రాకపోవడంతో అధికారులు కావాలనే ప్రభుత్వాన్ని బాదానం చేయడం కోసం ఇలా చేస్తున్నారేమో అని అనుమానాలు వ్యక్తం చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మమ్మల్ని మా ప్రభుత్వాన్ని బదనాం చేయడానికి ఇలా చేస్తున్నారేమొ కావచ్చు అంటూ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ప్రతినిధి రావుల తిరుపతిరెడ్డి, నేతుల సారంగపాణీ లు ఒక ప్రకటనలో ఆరోపించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణమే చొరవ చూపి నెక్కొండ సబ్ స్టేషన్ నుండి మాకు విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలని, పత్తిపాక సబ్ స్టేషన్ నుండి విద్యుత్ సరఫరా వద్దని ఈ సమస్యను వారు పరిష్కరిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. లేనియెడల శాసనసభ్యుడు దొంతి మాధవరెడ్డి,దృష్టికి సమస్యను తీసుకెళ్లి ఆందోళన చేయాల్సిన పరిస్థితి రాకముందే చర్యలు తీసుకుంటారనిఆశాభావాన్నినెక్కొండప్రజలువ్యక్తం చేశారు.

## ఆసుపత్రి పక్కన అక్రమ నిర్మాణాన్ని తొలిగించాలి

**ప్రజాక్షం/గూడూరు:**మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలో ప్రభుత్వ ఆసుపత్రి పక్కన ఉన్న గిరిజనులు పట్టా భూములలో ఉన్నటువంటి నిర్మాణాలను వెంటనే తొలగించాలని తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు ఈసం సుధాకర్ డిమాండ్ చేశారు. సోమవారం గూడూరు మండలం కేంద్రంలోని ఆదావాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ అత్యవసర సమావేశం మండల ప్రధాన కార్యదర్శిపడిగే నాగేశ్వరావు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈసమామేశంలో తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు ఈసం సుధాకర్ రాష్ట్ర కార్యధర్శి పడెగే నాగేశ్వరావు దోర జిల్లా జేఎసీ కన్వీర్ కోట్టం ముఖర్జీలు మాట్లాడుతూ 5షెడ్యూలు ఏజెన్సీ గ్రామం గూడూరు మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రి పక్కన గల ట్రైబల్ పట్టా భూములలో 1/59 1/70 షెడ్యూల్ ఏజెన్సీ చట్టనికి విరుద్దంగా నిర్మించి నటువంటి అక్రమ నిర్మాణం ప్రభుత్వ ఆసుపత్రి పక్కన అక్రమ నిర్మాణాని తొలిగించాలని అట్టి అక్రమ కట్టడం ఈదావాసీ ట్రైబల్ పట్టా భూమి లో అక్రమంగా నిర్మాంచారు.అట్టి భూమిలో అక్రమ నిర్మాణంపై జిల్లా యంత్రాంగం ఆర్డిఓ తాహసిల్దార్ వెంటెనే స్పందించాలని అట్టి డాన్ని పిల్లజ్ నిర్మిణాలను తొలగించాలని లేని పక్షంలోఅక్రమ నిర్మాణాలు తొలగించని ఎడల సంఘం ఆధ్వర్యంలో తొలగిస్తామని ప్రభుత్వానికీ తెలిపారు ఏజెన్సీ చట్టానికీ విర్ధుంగా అక్రమ కట్టడాలు నిర్మిస్తుంటే ప్రభుత్వ అదికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని అక్రమ నిర్మాణాలు విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఇప్పటికైనా స్పందిస్తూ చర్యలు తీసుకుంటూ అక్రమ నార్మిలు నిపుదల చేయాలని నార్మిణాలు తొలగించాలని అదికారులకు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మండయ్య సునిల్ మల్లేష్ వజ్రయ్య నాగేష్ లచ్చయ్య వెంకన్న సురెందర్ తదితరులు పాల్గోన్నారు.

## సామాజిక విప్లవకారిణి సావిత్రిబాయి పూలే

పాస్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మల్లేశ్వర్



**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ :** విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యం అని పూలే ఆశయ సాధన సమితి (పాస్) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్ అన్నారు. ఈ రోజు కాకతీయ యూనివర్సిటీ పూలే ప్రాంగణం లో సావిత్రిబాయి పూలే 128వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విగ్రహాలకు డాక్టర్ మల్లేశ్వర్ పూలమాల వేసి మాట్లాడుతూ భారత దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే అని కొనియాడారు,పీడిత ప్రజలకు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలి తరం మహిళా ఉద్యమకారిణి, చదువుల తల్లి సావిత్రి బాయి పూలే. ఈ కార్యక్రమంలో కేయూ బీసీ సెల్ డైరెక్టర్ డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్, పాస్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ నల్లాని శ్రీనివాస్, కేయూ రిటైర్డ్ అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి ఆచార్య వడ్డే రవీందర్ ఉపాధ్యక్షులు ఎర్రగట్టు స్వామి, ఆచార్యకే పద్మలత, పాస్ జిల్లా నాయకులు, డాక్టర్ జగన్, డాక్టర్ దాడబోయిన శ్రీకాంత్, డాక్టర్ వంగల సుధాకర్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు

## కివీ పాఠశాలలో తల్లిదండ్రుల అవగాహన సదస్సు



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** నేటి సమాజంలో విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల పోషించాల్సిన పాత్ర గురించి సోమవారం కివీ పాఠశాలలో హ్యాపీ పేరెంట్స్.. హ్యాపీ కిడ్స్ అవగాహన సదస్సు ఎస్ఆర్ఆర్ తోటలోని దుర్గా గార్డెన్స్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సైకాలజిస్ట్, బిజినెస్ కోచ్ రమేశ్ దడిగల శిక్షణ ఇచ్చారు. తల్లిదండ్రులు వారు పోషించాల్సిన పాత్ర విద్యార్థుల పట్ల వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఎలాంటి దురలవాట్లకు లోను కాకుండా, ఇంటి వద్ద, బయట ఎలా మనం వారిపై శ్రద్ధ తీసుకోవాలని వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ దాసి సతీష్‌మూర్తి, వైస్ ప్రిన్సిపాల్ అన్నదేవర ప్రవీణ్ కుమార్, పాఠశాల డైరెక్టర్ దాసి రజిని, అధ్యాపక బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జిఎస్‌పి ములుగు జిల్లా అధ్యక్షుడిగా పూనెం ప్రతాప్



**ప్రజాపక్షం/వెంకటాపురం(నూగూరు):**జిఎస్‌పి ములుగు జిల్లా అధ్యక్షుడిగా పూనెం ప్రతాప్‌ను ఎన్నుకున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు పాయం సత్యనారాయణ తెలిపారు. ములుగు వెంకటాపురం మండలంలో రాష్ట్ర కమిటీ ఏర్పాటుచేసిన ఆదేశాల మేరకు రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి అధ్యక్షతన సమావేశం నిర్వహించగా ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షుడు పాయం సత్యనారాయణ హాజరై మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీ చట్టాలు పూర్తి స్థాయిలో అమలు జరిగేంతవరకు గొండ్వాన సంక్షేమ పరిషత్ పోరాడుతుందని, అలాగే ఏజెన్సీ న్యాయ కళాశాలపై ఏర్పాటు చేసేంత వరకు ప్రభుత్వంపై దండయాత్ర కొనసాగుతుందని కొన్ని అనివార్య కారణాల వలన ములుగు జిల్లా కమిటీని రాష్ట్ర కమిటీ అడ్వైజర్ కమిటీ ఆధ్వర్యంలో ములుగు జిల్లా కమిటీ చేర్పులు మార్పులు చేస్తూ ములుగు జిల్లా అధ్యక్షులుగా పూనెం ప్రతాప్‌ను ఎన్నుకోవడం జరిగిందని, ములుగు జిల్లా జిఎస్‌పి సంఘం కార్యక్రమ బాధ్యతలు పూర్తిగా జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకోబడ్డ పూనెం ప్రతాప్ తీసుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సీనియర్ అడ్వకేట్, అడ్వైజర్ కమిటీ సభ్యులు పర్షిక సోమరాజు, రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి, తదితరులు పాల్గొన్నారు.

## కిట్స్ వరంగల్‌లో ఇన్నోవేషన్ ఎంట్రప్రెన్యూర్‌షిప్ ప్రోగ్రాం

**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** వరంగల్ కిట్స్‌లో ఇన్నోవేషన్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌పై 5 రోజుల ఫ్యాకల్టీ డెవలప్‌మెంటు ప్రోగ్రాం ఘనంగా ప్రారంభించినట్లు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అశోక్‌రెడ్డి తెలిపారు. దీనిని ఈనెల 10న కిట్స్ క్యాంపస్‌లోని సిల్వర్ జూబ్లీ సెమినార్ హాలులో నిర్వహించగా ముఖ్య అతిథిగా హైదరాబాద్‌కు చెందిన ఎఐసి మహీంద్రా సీఈఓ ఇస్మాయిల్ అక్బాని జ్యోతి ప్రజ్వలన చేసి లాంఛనంగా ప్రారంభించారు. దీనిని ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్, భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ ఇన్నోవేషన్ సెల్ స్పాన్సర్ చేశారు. ఇస్మాయిల్ అక్బాని మాట్లాడుతూ.. ఆవిష్కరణ, వ్యవస్థాపకత రంగాల్లో అధ్యాపక సభ్యులను తాజా బోధనా విధానాలు పరిశోధన అంతర్దృష్టులు, ఆచారణాత్మక అనువర్తాలతో సన్నద్ధం చేయడం ఎఫ్‌డీపీ లక్ష్యమన్నారు. గణేష్ అయ్యర్, డాక్టర్ రాజనరేందర్‌రెడ్డి, కిట్స్ ఛైర్మన్, మాజీ రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ లక్ష్మీ కాంతరావు, కోశాధికారి నారాయణరెడ్డి, కిట్స్ వరంగల్ అడిషనల్ సెక్రటరీ, హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్‌కుమార్, వివిధ విభాగాల హెచ్‌ఓడీలు, ఎఫ్‌డీపీ కోఆర్డినేటర్లు, హెడ్, ఐస్కేర్ ఆర్ఈ ఇన్నోవేషన్ పాల్గొన్నారు.

# భారత్ విభూషన్ అవార్డు విజయ్ కుమార్‌కు ప్రదానం




**ప్రజాపక్షం/ నర్సంపేట :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని రవీంద్ర భారతిలో భారత్ విభూషణ్ 2025 అవార్డును ప్రజా కళాకారుడు పాటల పెద్దన్న దామెర విజయ్ కుమార్ అలియాస్ కృష్ణకు విజన్ నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్ జి సి ఎస్ వల్లూరి ఫౌండేషన్ నేషనల్ చైర్మన్ అండ్ ఫౌండర్ డాక్టర్ వి.ఆర్ శ్రీనివాస రాజు ఉమెన్ కో ఆఫరేటివ్ చైర్‌పర్సన్ శోభారాణి చేతుల మీదుగా భారత్ విభూషన్ అందజేశారు. ఉల్లిగడ్డ దామెర లో రెక్కాడితే గాని డొక్కాడని సామాన్య దళిత కుటుంబానికి చెందిన దామెర ఆగయ్యకమలమ్మ దంపతుల కడుపు పంటగా జన్మించడం జరిగింది. కదు పేదరికంలో కూడా పట్టుదలతో చదువులు కొనసాగిస్తూ సమయం దొరికినప్పుడల్లా కూలీ పనులు చేసుకుంటూ డిగ్రీ కంప్లీట్ చేయడం జరిగింది. ఈ క్రమంలోనే చిన్నతనం నుండే కలలపై మక్కువతో గ్రామస్థాయిలో పాటలు, నాటికలు కళారూపాలు ప్రదర్శించి అంచలంచలుగా మండల జిల్లా, రాష్ట్ర స్థాయిలలో సామాజిక, పౌరాణిక, యక్షగాన, కోలాటం ,భజన నాటక రంగాలలో ప్రావీణ్యం సంపాదించుకొని ఎంతోమంది కళాకారులకు శిక్షణనిస్తూ అనేక రకాల శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేసి ఎంతో మంది కళాకారులను తయారు చేయడం జరిగిందన్నారు. చిన్నతనం నుండే దోపిడీ పీడనలకు గురి అయ్యి అనేక అవమానాలను భరించి కమ్యూనిస్టు భావజాలంతో ఉద్యమాల వైపు అడుగులు వేసి అదే కొనసాగింపుగా అనేక రకాల నిర్బంధాలను ఎదుర్కొని సొంత ఊరును వదిలి ఏనుమాముల గ్రామం ఎస్సార్ నగర్ లో ప్రస్తుతం నివసిస్తున్నారు. ఏనుమాముల వ్యవసాయ మార్కెట్లో సాధారణ హమాలీగా ఒకవైపు జీవనం కొనసాగిస్తూనే గత 30 సంవత్సరాలుగా తెలంగాణ ప్రజానాట్యమండలిలో కొనసాగుతూ ప్రస్తుతం వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్నారు .తెలంగాణ మలిదశ, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో గోసి గొంగడి వేసుకొని కాలికి గజ్జ కట్టి దప్పు సంకనేసుకుని రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రదర్శనలిస్తు తెలంగాణ సమాజాన్ని మేల్కొల్పుతూ భూమికి( ప్రకృతి )కి మాకు (కళాకారులకు) ఒకటేసారి తెల్లవారేది ఒకటేసారి పొద్దుగూకేది అన్నట్టుగా నిద్రను మరిచి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకోవడం జరిగిందన్నారు. అనేక రకాల సామాజిక రుగ్మతలను అనేక కళా రూపాల ద్వారా ప్రజలకు వివరించి చైతన్య పరచడం జరిగిందన్నారు.

## చట్టాలపై ప్రతిమహిళ అవగాహన కలిగి ఉండాలి: సఖిసెంటర్ అడ్మిన్

**ప్రజాపక్షం / వేలేరు :** సఖి సెంటర్‌లో వివిధ రకాలైన పోలీస్ సహాయం,దంపతులకు ప్రత్యేక కౌన్సిలింగ్,వైద్య సహాయం, తాత్కాలికవసతి, న్యాయ సహాయం లాంటిపై సేవలు అందిస్తారుకనుక ప్రతి మహిళ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సఖి అడ్మిన్ అన్నారు.సోమవారం వేలేరు మండలంలోని మల్లికుదుర్ల గ్రామంలోని వి.ఒ. కమ్యూనిటీ హాల్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్,మహిళా శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో పైనున్న ఐదురకాల వాటిపై అవగాహన కల్పించడమే కాకుండా గృహ హింస, లైంగిక వేధింపులు,అత్యాచారాలు ఇలాంటి వాటినుండి రక్షణ పొందడానికి సఖి సెంటర్ సిబ్బంది 24,గంటలు పనిచేయడం జరుగుతోందని ఇంకా బలమైన సమస్యలు ఉన్నప్పుడు 181, టోల్‌ఫ్రీ నెంబరుకే కాకుండా తక్షణ సహాయం కోసం 08702452112,7382983088 ఫోన్ నెంబర్లకు కాల్ చేయడం ద్వారా బాధిత మహిళలకు సహాయం అదతోందని అన్నారు కార్యక్రమంలో సఖిసెంటర్ అడ్మిన్ హైమావతి,కేసువర్కర్ అనూష,సిసి అశోక్,వి.ఒ. అధ్యక్షులు సత్య,లీడర్ కవిత గ్రామమహిళలు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిని హతమార్చిన కొడుకు అరెస్టు

**ప్రజాపక్షం/ఎల్కతుర్తి :** భూతగాదాల విషయంలో తల్లిని హత్య చేసిన కుమారుడిని ఎల్కతుర్తి పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు. ఎల్కతుర్తి మండలం వీర నారాయణపూర్ గ్రామంలో గత శుక్రవారం రాత్రి కన్న కొడుకే దారుణంగా గొడ్డలితో నరికి చంపాడు.మృతురాలి చిన్న కొడుకు విజయ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందుతుడైన అజయ్ కోతుల నడుమ గ్రామం వద్ద పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులకు ఎదురుపడడంతో అదుపులోకి తీసుకున్నారు. సోమవారం కోర్టులో హాజరు పరుస్తామని సిఐ పులి రమేష్ మీడియా సమావేశంలో తెలిపారు.ఎవరైనా భూతగాదాల విషయంలో కోర్టు ద్వారా పరిష్కరించుకోవాలని, గ్రామ పెద్దల సమక్షంలో సమస్యను పరిష్కరించుకోవాలి కానీ చట్టాన్ని అతిక్రమించి క్రిమినల్స్ గా మారవద్దని సిఐ కోరారు. సిఐ పులి రమేష్,ఎస్ఐ ప్రవీణ్ కుమార్,హెడ్ కానిస్టేబుల్ మల్లేషం,కానిస్టేబుల్స్ నిరంజన్,గణేష్, భక్కు య్య, రాజయ్య, హోమ్ గార్డ్ వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మహత్యలే శరణ్యమంటున్న రైతులు

### మండుతున్న ఎండలకు బీడులుగామారుతున్న పంట పొలాలు

**ప్రజాపక్షం వేలేరు :** గతంలో మాదిరిగానే వేలేరు పెద్ద చెరువు తూము నుండి సాగునీరు అందుతుందని ఆశ పడి యాసంగి చెరువు ఆయకట్టు కింద రైతులు లక్షల రూపాయల పెట్టుబడి పెట్టి తీర నోటికాడికి అందే సమయానికి సాగునీరు అందక ఆయకట్టు రైతులు లభోదిబోమని మొత్తుకుంటున్నారు,వేలేరు మండలం ఎర్రబెల్లి, బండతండా గ్రమాల రైతులు,ధర్మసాగర్ మండలంలోని ముప్పారం,నారాయణగిరి గ్రామాల శివారు ఆయకట్టు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.లక్షల్లో పెట్టుబడులు పెట్టి సాగునీరందక రైతులు నష్టపోతున్నారని,పెట్టుబడికి తెచ్చిన అప్పుల భారం రోజురోజుకు అప్పులు ఎక్కువై ఇకఆత్మహత్యలే శరణ్యమా అని తమగోడును వెలిబుచ్చుతున్నారు.గతపదేండ్లలో వాగులు ఎప్పుడూ ఎండిపోలేదని,వాగులలో నిలిచిన నీటి జాలుతో పంటలు పండేవని ఆపరిస్థితి ఇప్పుడు లేదని రైతులు విమర్శిస్తున్నారు. వేలేరు పెద్దచెరువు తూము నుండి ప్రతిసంవత్సరం ఆయకట్టుకు సాగుకు సాగునీరు అందించేవారని ఈవిదాది ఆయకట్టు సాగుకు సాగునీరందించలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు గోసపడుతున్నారని,సకాలంలో రైతులకు రైతుభరోసాలేదు, రుణమాఫీలేదు,కనీసం సకాలంలో సాగునీరు కూడా అందించడంలేదని రైతులు విమర్శిస్తున్నారు,ఇకనైనా వేలేరు చెరువు నుండి ఆయకట్టు సాగుకు సాగునీరు అందించాలని డిమాండ్ చేస్తున్నారు.చెరువు తూము ద్వారా కలువ ప్రవాహంతో బావుల్లలో భూగర్భజలాతోనైనా కనీసం ఎండిపోతున్న పంటపోలాలను కాపాడుకుంటామని దీనిపై సంబంధిత శాఖ అధికారులు,ప్రజా ప్రతినిధులు తగిన చొరవ చూపాలని వేడుకుంటున్నారు. కార్యక్రమంలో రైతులు అప్పని కుమారస్వామి,బగ్గని సదానందం, కంచర్ల లింగయ్య,మీస ప్రవీణ్,రంజిత్‌రెడ్డి, మేడబోయిన సమ్మయ్య,కొలను రామన్న,ఉల్లి సంపత్, దేవరుప్పుల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సి వర్గీకరణ తర్వాతే గ్రూప్స్ ఫలితాలు

### ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి ఆధ్వర్యంలో నిరసన దీక్ష



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** ఎస్సి వర్గీకరణ అమలు చేసిన తర్వాతే ప్రస్తుత గ్రూప్ 1,2,3 ఉద్యోగ ఫలితాలు విడుదల చేయాలని ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి నాయకులు డిమాండ్ చేసారు. సోమవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ బస్టాండ్ వద్ద ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. నిరసన దీక్షకు బిఆర్‌ఎస్, జెఎసి, అంబేద్కర్ సంఘం నాయకులు మద్దతు తెలిపారు. ఎంఆర్‌పిఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇంఛార్జీ మాట్ల వెంకటస్వామి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో సాక్షిగా చెప్పిన ఎస్సి వర్గీకరణ అమలు చేయకుండానే గ్రూప్స్ ఉద్యోగ ఫలితాలు విడుదల చేయడం సరికాదన్నారు. వర్గీకరణ అమలు చేసేవరకు అన్ని రకాల ఉద్యోగ ఫలితాలు నిలిపివేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో జెఎసి మండల ఛైర్మన్ ద్యాగల సారయ్య, బిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు సురేందర్, అంబేద్కర్ సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్, ఎంఆర్‌పిఎస్ సీనియర్ నాయకులు రేణికుంట్ల భిక్షపతి, మండల అధ్యక్షులు కడారి ప్రభాస్, మహిళ నాయకురాలు వేల్పుల పాపక్క, ఐలపాక స్వామి, తాడూరి చిరంజీవి, మట్టెడ లింగయ్య, బహుజన నాయకులు తూముల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం

**ప్రజాపక్షం / వేలేరు :** వేలేరు మండలంలోని పీచర గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రూ.50 లక్షలను స్టేషన్‌ఘన్ ఎంఎల్‌ఎ కడియం శ్రీహరి మంజూరు చేయగా సోమవారం పీచర గ్రామ కాంగ్రెస్‌పార్టీ నాయకులు కడియం శ్రీహరి ఆదేశాల మేరకు శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మంతపురి రాజు, జల్తారి సంపత్,శ్రీనివాస్ తదితరులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎంఎల్‌ఎ కడియం శ్రీహరి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా రూ.50 లక్షల మంజూరు చేయగా పీచర గ్రామంలోని గాంధీ సెంటర్‌నుండి చర్చ్ వరకు సిసి రోడ్డును నిర్మాణం జరుగుతోందని నిధులు మంజూరు చేసి గ్రామఅభివృద్ధికి తోడ్పడుతున్న ఎంఎల్‌ఎ కడియం కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రాజు, సంపత్, శ్రీనివాస్, నగేష్, మహేందర్, వెంకన్న, సిద్దులు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇహెచ్ఎస్, ఆరోగ్యశ్రీ సేవలు ప్రారంభం



**ప్రజాపక్షం/ నర్సంపేట :** నర్సంపేట పట్టణంలోని సంగీత పిల్లల హస్పటల్ లో మొట్టమొదటిసారిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారి ఆరోగ్యశ్రీ, ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్, హెల్త్ ఇన్సూరెన్స్ పథకాలు, సేవలు సోమవారం డాక్టర్ జయుడు, డాక్టర్ గోపాల్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా పముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ఎడ్ల రమేష్ మాట్లాడుతూ నియోనాటల్ ఇన్సెంటివ్ కేర్, పస్కలకు ట్రీట్మెంట్, నెలలు నిండని, బరువు తక్కువగా పుట్టిన పిల్లలకు ట్రీట్మెంట్ వ్యాధులు పీడియాట్రిక్ ఇన్సెంటివ్ కేర్ ఆపరేషన్ థియేటర్స్ మొదలగు సదుపాయాలు ఆరోగ్య శ్రీ ద్వారా చూడబడునని తెలిపారు. ఈ సేవలను ప్రభుత్వ ఉద్యోగులు, ఈఎస్ఐ కార్మికులు, తెల్ల రేషన్ కార్డు కలిగిన పేదలు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజేంద్రప్రసాద్ రెడ్డి, డాక్టర్ జాన్సన్, డాక్టర్ విద్యాసాగర్, డాక్టర్ సంపత్, డాక్టర్ శశిధర్ రెడ్డి, డాక్టర్ వనజ తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే వర్ధంతి



**ప్రజాపక్షం/ నర్సంపేట :** సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు నర్సంపేట బిసి హక్కుల సాధన సమితి నర్సంపేట పట్టణ కన్వీనర్ మహాదేవుని జగదీష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వరంగల్ జిల్లా బిసి హక్కుల సాధన సమితి నర్సంపేట పట్టణ కమిటీ కన్వీనర్ మహాదేవుని జగదీష్ ఆధ్వర్యంలో వరంగల్ రోడ్ లోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద సావిత్రి బాయి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే చేసిన సేవలు మరువలేమని బిసి హక్కుల సాధన సమితి పోరాటంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బిసిలకు, దళితులకు న్యాయం జరిగిందని ఎమ్మెల్సీ జాబితాలో ముందు ప్రాధాన్యత బిసిలకు ప్రకటించిందని, రానున్న మున్సిపల్, గ్రామపంచాయతీ,జెడ్పిటిసి ,ఎంపిటిసి ఎన్నికల్లో బిసిలకు ప్రాధాన్యత కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో రామగిరి రవికుమార్, ఆకారపు మోహన్, ఒర్స్ సాంబయ్య ,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బాలో వైద్య శిబిరం



**ప్రజాపక్షం/నెక్కొండ:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని పెద్ద కోర్పులు గ్రామంలోని కస్తూరిబా పాఠశాలలో ప్రభుత్వం ఆదేశాల మేరకు వైద్య శిబిరం నిర్వహించిన వైద్య బృందం పాఠశాల ప్రత్యేక అధికారి రజిత ఆధ్వర్యంలో డాక్టర్ స్వర్ణలత, భవిత, తమ వైద్య బృందంతో విద్యార్థినిలకు వైద్య పరీక్షలు నిర్వహించారు.

## వైకుంఠధామానికి కమిషనర్‌కు వినతి

**ప్రజాపక్షం/హసన్ పర్తి :** తమ డివిజన్ లో వైకుంఠ ధామం లేదు అని,వెంటనే వైకుంఠ ధామం నిర్మించాలని గ్రేటర్ వరంగల్ నగర పాలక సంస్థ 66 వ డివిజన్ (హసన్ పర్తి) కార్పొరేటర్ గురుమూర్తి శివ కుమార్ సోమవారం నగర కమీషనర్‌కు వినతి పత్రం ఇచ్చారు. గతంలో చాలా సార్లు జనరల్ బాడీ మీటింగ్ లో కూడా ప్రస్తావించామని, గతంలో నిధులు కేటాయించి...ఇప్పుడు నిధులు లేవు అని అధికారులు అంటున్నారని శివ కుమార్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. కావున ఇప్పటికైనా వైకుంఠ ధామం కు నిధులు కేటాయించాలని కోరారు.

# బిసి డిక్లరేషన్ అమలు పేరుతో మభ్యపెడుతున్న కాంగ్రెస్

**ప్రజాపక్షం/గజ్వేల్:** కామారెడ్డి బిసి డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ వెనుకబడిన వర్గాలను మభ్యపెడుతూ ఇప్పటి వరకు ఏ ఒక్క హామీని అమలు చేయలేదని, అయితే రాష్ట్రంలో ఎమ్మెల్సీ కవిత నేతృత్వంలోనే వెనుకబడిన వర్గాలకు సరైన న్యాయం దక్కుతుందని హైకోర్టు న్యాయవాది, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్ పేర్కొన్నారు. సోమవారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీ హక్కుల సాధన కోసం ఎమ్మెల్సీ కవిత ఆధ్వర్యంలో ఉద్యమిస్తుండగా, విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో మెరుగైన వాటా దక్కేవరకు ఊరుకునేది లేదని హెచ్చరించారు. గత ప్రభుత్వ హయాంలో కెసిఆర్ చేపట్టిన సర్వేలో 52 శాతం బీసీలు ఉండగా, మరి సీఎం రేవంత్ రెడ్డి చేపట్టిన కులగణనలో 46 శాతానికి తగ్గిపోవడంలో అంతర్యం ఏమిటని నిలదీశారు. అంతేకాకుండా రాష్ట్ర జనాభాలో అత్యధికంగా 26 లక్షల ముదిరాజ్ కులస్తులు ఉండగా, వారికి అన్ని రంగాల్లో అన్యాయమే జరుగుతుందని తెలిపారు. నామినేటెడ్ పోస్టులతో పాటు ఎమ్మెల్సీలు, మంత్రి పదవులు, ఎమ్మెల్యేల్లో అవకాశం అంతంత మాత్రమేనని నిలదీశారు. అంతేకాకుండా



చిరకాల వాంఛ ముదిరాజ్ సామాజిక వర్గాన్ని బీసీ డీ నుండి బిసి ఏ మార్పుకు సిఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. రాష్ట్రంలో బీసీలు చైతన్యవంతులై బీసీ నినాదాన్ని ఉధృతం చేయడం, బీసీలకు మద్దతుగా ఎమ్మెల్సీ కవిత గొంతు కలపడంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం దిగిరాక తప్పదని అన్నారు. అంతే కాకుండా చేపలు పట్టే విషయంలో ముదిరాజులకు చెరువులు, కుంటలు, ప్రాజెక్టులపై హక్కులు కల్పిస్తూ చర్యలు తీసుకున్న ఘనత బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ కే దక్కుతుందని వివరించారు.

## పేదవారి పెండ్లిలకు తనవంతు ఆర్థిక సాయం

**ప్రజాపక్షం/నర్సాపూర్:** నర్సాపూర్ మండలం అచ్చంపేట గ్రామానికి చెందిన రోటం బాలేశ మానెమ్మ. దంపతుల కూతురు కూతురు వివాహానికి పుస్తెమెట్టెలు అందచేశారు. పేదవారి పెండ్లిలకు తనవంతు ఆర్థిక సాయం అందజేయడం జరుగుతుందన్నారు. నిరుపేద కుటుంబాలు అధైర్యపడద్దని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ నీరుడు బిక్షపతి, బిజెపి గ్రామ అధ్యక్షులు మల్లేష్, నాయకులు బాలేష్, పాల నర్సయ్య, సంజీవులు సాయిలు తదితరులున్నారు.



## ఫోక్ సాంగ్ షూటింగ్ సందడి

**ప్రజాపక్షం/నర్సాపూర్:** నర్సాపూర్ మండల పరిసర ప్రాంతాలలోని గూడెం గడ్డ గ్రామంలో సుడు సూడే పిల్లో రాధమ్మ అనే ఫోక్ సాంగ్ షూటింగ్ సందడి నెలకొంది. నర్సాపూర్ ప్రాంతానికి చెందిన శ్రీశైలం తన సొంత బ్యానర్ అయిన సిరి మువ్వలు అనే యూట్యూబ్ ఛానల్ ద్వారా సుడు సూడే పిల్లో రాధమ్మ అనే పాటను పరిసర ప్రాంతాలతో పాటుగా, గూడెం గడ్డ గ్రామంలో పాటను చిత్రీకరించారు. ఈ పాట చిత్రీకరణ సందర్భంగా గూడెం గడ్డ గ్రామంలోషూటింగ్ సందడి నెలకొన్నది.

## ఉపాధ్యాయుడి ఉదారత్వం

**ప్రజాపక్షం/పాపన్నపేట:** మండల కేంద్రమైన పాపన్నపేట ఉన్నత పాఠశాలలోపదో తరగతి చదువుతున్న విద్యార్థులకు అదే పాఠశాలలో పనిచేస్తున్న భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు యాదయ్య పరీక్ష ప్యాడ్ లను పంపిణీ చేసి ఔదార్యాన్ని చాటుకున్నారు. పాఠశాలలో 120 మంది పదో తరగతి విద్యార్థులు ఉండగా వారందరికీ పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, కంపాక్స్ తదితర వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్, వెంకటేశం, ప్రవీణ్ రమేష్, మోహన్ రావు, వేణుగోపాల్ రెడ్డి, నర్సింలు, రియాజ్, కృష్ణ కాంత్, రవికాంత్, సుభాష్ విశ్వనాథ్, పద్మ ఇందిరా, రజిత తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** మండలంలోని పలు గ్రామాల లబ్ధిదారులకు తాసిల్దార్ మల్లయ్య, మండల కాంగ్రెస్ నాయకుల చేతుల మీదుగా సోమవారం ఎమ్మార్వో కార్యాలయం వద్ద ప్రభుత్వం మంజూరు చేసిన ఆయా గ్రామాల లబ్ధిదారులకు 26 కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బలరాం, నాయకులు సుభాష్ రావు, యూత్ నాయకులు ప్రభు లు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు ఎప్పుడు అండగా ఉంటుందని, పేదల ఆర్థిక అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, కళ్యాణ లక్ష్మి పథకం పేదలకు వరమని, ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, సురేష్ గుప్తా, మాజీ ఎంపిటిసి చంద్రశేఖర్, మండల ప్రధాన కార్యదర్శి బాల కిషన్, శ్రీశైలం, బేతయ్య, పోచయ్య, వెంకట్, తదితరులున్నారు.



## ప్రతీ ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి వుండాలి

**ప్రజాపక్షం/నర్సాపూర్:** ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని ఎమ్మెల్యే సునీత రెడ్డి అన్నారు. సోమవారం నర్సాపూర్ మండలం నారాయణపూర్ గ్రామంలో గత మూడు రోజులు జరుగుతున్న కల్లెట్ల మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునితారెడ్డి శ్రీ మల్లికార్జున స్వామి ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో నిర్వహిస్తున్న జాతర ఉత్సవాలు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతి కలని అన్నారు. ఈ మేరకు ప్రతి ఒక్కరు భక్తి భావనతో కలిగి ప్రార్థించు కోవాలని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునితారెడ్డిని బారాసా శ్రేణులను ఆలయ కమిటీ సభ్యులు శాలువాలతోసన్మానించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు చంద్రాగౌడ్, మన్సూర్, మాజీ వైస్ ఎంపీపీ నర్సింగ్ రావు, మండల పార్టీ అధ్యక్షులు భోగ శేఖర్, మాజీ సర్పంచ్ సురేష్ గౌడ్, కవితావెంకటేష్ గౌడ్, సాయి కార్తిక్ గౌడ్, మురళి రవి గౌడ్, ఆంజనేయులు గౌడ్, నాగరాజు గౌడ్, రోటం పెద్దులు, ఎడ్ల పోచయ్య, నిర్వాహకులు గొల్ల సత్తెయ్య, గొల్ల అర్జున్, గొల్ల, ప్రసాద్, శ్రీశైలం, రోటం పెద్దులు తదితరులున్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే ఎండిపోయిన వరి పంటలు

**ప్రజాపక్షం/ఐచ్చన్నపేట:** మండలంలోని చిన్నరామన్ చర్ల గ్రామంలో ఎండిపోయిన వరిపంటలను సీపీఎం పార్టీ బృందం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మట్లాడుతూ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ముందస్తుగా దేవాదుల ప్రాజెక్టు ద్వారా చెరువులు, కుంటలను నింపి ఉంటే రైతులు వేసిన పంటలు ఎండిపోయేవి కాదన్నారు. ఎండిపోయిన వరిపంటలను ప్రభుత్వ అధికారులు సర్వే చేసి ఎనుమరేషన్ చేయించి వెంటనే రైతులకు రూ.50వేల నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. లేదంటే సీపీఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి రాజు, ఇర్రి అహల్య, జిల్లా కమిటి సభ్యులు బూడిద గోపి, జోగు ప్రకాష్, సుంచు విజేందర్, మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్, మండల కమిటి సభ్యులు రవీందర్‌రెడ్డి, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాన్ బాస్కో పాఠశాల వార్షికోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/నర్సాపూర్:** నర్సాపూర్ విద్యార్థి దశలో ముఖ్యంగా విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు కూడా ముఖ్యమైన అని ఈరోజు మనం సాధించిన విజయం రేపటి మన జీవితానికి నాంది కావాలని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం నర్సాపూర్ పట్టణంలోని డాన్ బాస్కో పాఠశాల వార్షికోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి హాజరై ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రస్తుత సమాజంలో టెక్నాలజీని ఎంతవరకు ఉపయోగించుకోవాలో అంతవరకే ఉపయోగించుకోవాలని ఆమె విద్యార్థులకు సూచించారు. టెక్నాలజీ ద్వారా తెలియని విషయాలను తెలుసుకొని ఉన్నత శిఖరాలకు చేరాలన్నారు. టెక్నాలజీ ద్వారా నాలెడ్జి పెంచుకోవడానికి అతిగా టెక్నాలజీని వాడకూడదని సెల్ ఫోన్లకు విద్యార్థులు దూరంగా ఉండాలని విద్యార్థులకు గుర్తు చేశారు. ముఖ్యంగా తల్లిదండ్రులు పిల్లల విషయంలో పాఠశాల ఉపాధ్యాయులతో ఎప్పటికప్పుడు సంప్రదించి విద్యార్థుల బిహేవియర్ ను పరిశీలించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ నర్సిరెడ్డి, చైర్మన్ యశ్వంత్ రెడ్డి, ప్రిన్సిపాల్ మేఘన, నాయకులు పంబల బిక్షపతి, రామ్ చందర్ ,రింగుల ప్రసాద్, హరికృష్ణ, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు, పాల్గొన్నారు.



## సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల కేంద్రంగా సోమవారం రోజున మార్చి 10 సావిత్రిబాయి పూలే వర్ధంతిని పురస్కరించుకొని దళిత బహుజన ఫ్రంట్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సావిత్రిబాయి పూలే భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి. ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసి జ్యోతీరావ్ పూలే భార్య కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు చదువు నేర్పిన గొప్ప వీరనారి అని కొనియాడారు. ఆమె, తన భర్తతో కలసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించింది. కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారు. నూతన వ్యవస్థ కోసం, ప్రాణాల్ని సైతం పణంగా పెట్టి సమష్టిగా పోరాటం చేసింది. ఈ కార్యక్రమంలో డిపి జిల్లా అధ్యక్షులు సంజీవ్, మండల అధ్యక్షులు చంద్రం, ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు శ్రీనివాస్, అమర్, బ్యాగరి రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, భూమా గౌడ్, శ్రీకాంత్, లింగం గౌడ్, మోహన్ రెడ్డి, రమేష్, లక్ష్మణ్, మోహన్ రెడ్డి, వినోద్ నాయక్ పంజా శ్రీనివాస్, మంగలి రాజు,కొమ్మాట స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే... సామాజిక న్యాయం సాధ్యం

**ప్రజాపక్షం/గజ్వేల్:** కాంగ్రెస్ పార్టీలో మాత్రమే సామాజిక న్యాయం సాధ్యపడుతుందని డిసిసి అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని పిడిచెడ్ లో సిసి రోడ్డు నిర్మాణం నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ ఆదేశాలతో కుల గణన చేపట్టి బీసీలకు సముచిత న్యాయం కల్పిస్తుండగా, ఎస్సీ వర్గీకరణతో అట్టడుగు నిలిచిన వారికి విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ రంగాల్లో అవకాశం దక్కుతుందని స్పష్టం చేశారు. ముఖ్యంగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు అవకాశం కల్పించిన సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో అన్ని వర్గాలకు సముచిత ప్రాధాన్యత దక్కుతోందని తెలిపారు. గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులకు గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేస్తూ నాణ్యమైన విద్య, మౌలిక వసతులు, పక్కా భవన నిర్మాణాల కోసం రూ.11 వేల కోట్లు ప్రభుత్వం కేటాయించినట్లు స్పష్టం చేశారు. అలాగే గజ్వేల్ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి అవసరమైన మేర నిధులు మంజూరీ చేస్తుండగా, సిసి రోడ్లు, మురికి కాలువల నిర్మాణానికి రూ 5 కోట్లు కేటాయించినట్లు స్పష్టం చేశారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తుండగా, రూ 5 లక్షల వ్యయంతో ఇంటి నిర్మాణాలు ప్రారంభించగా, త్వరలోనే అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందించనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, నియోజకవర్గ కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ నిమ్మ రంగారెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, గజ్వేల్ నియోజకవర్గ ఉడెం శ్రీనివాస్ రెడ్డి, యాదగిరి, కరుణాకర్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, దప్పు గణేష్, అజ్గర్ తదితరులు పాల్గొన్నారు.



## మహిళలను గౌరవించే సమాజం పురోగతిలో ఉంటుంది-ఎంఈవో

**ప్రజాపక్షం/దేవరప్పుల:** మహిళలను గౌరవించే సమాజం పురోగతిలో ఉంటుందని ఎంఈవో జి కళావతి అన్నారు. సోమవారం మండల విద్యావనరుల కేంద్రంలో ఇంటర్నేషనల్ ఉమెన్స్‌డే, సావిత్రీబాయి పూలే వర్ధంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సమాజంలో బాలికలు, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలుపరిష్కార మర్గాలు అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం విష్ణు, వివిధ అనుబంధ సంఘాల బాధ్యులు అంజయ్య, శంకరయ్య, వరప్రసాద్, సిబ్బంది మంజుల, రవీందర్‌రెడ్డి, నరసింహులు, యాక స్వామి, రాంచందర్, తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా రిలే నిరాహార దీక్షలు

ప్రజాపక్షం/నర్సాపూర్: సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం ప్యారా నగర్ గ్రామ సమీపంలో నిర్మిస్తున్న డంపింగ్ యార్డ్ ను నిలిపివేసే ఎంత వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళీధర్ యాదవ్ ప్రముఖ వ్యాపారవేత పైడి శ్రీధర్ గుప్తాలు అన్నారు డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా చేపడుతున్న రిలే నిరాహార దీక్షలో భాగంగా సోమ వారం నర్సాపూర్ పట్టణంలోని పదవ వార్డు మాజీ కౌన్సిలర్ బుచ్చేష్ యాదవ్ ఆధ్వర్యంలో పదవ వార్డుకు చెందిన కాలనీవాసులు దీక్షలో కూర్చున్నారు. ఈ దీక్షకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళీధర్ యాదవ్, ప్రముఖ వ్యాపారవేత పైడి శ్రీధర్ గుప్తాలు హాజరై మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పచ్చని అడవిలో పల్లెల్లో విషపూరిత కాలు ష్యాన్ని వెదజల్లే ఈ డంపింగ్ యార్డ్ ఈ ప్రాంతంలో నిర్మించవద్దని వారు అన్నారు. ఈ డంపింగ్ యార్డ్ వల్ల నీటి కాలుష్యం వాయు కాలుష్యం అవుతుందని, ఈ ప్రాంతంలోని ప్రజలకు అనేక రూపాల్లో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అన్నారు. ఈ డంపింగ్ యార్డ్ ను వ్యతిరేకించేందుకు ఈ ప్రాంతానికి చెందిన ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి ఉద్యమం చేయాలని, ఈ కార్యక్రమంలో జగదీశ్వర్, ఎరుకలి యాదగిరి, రమ ణారావు, సుబ్బలు, కిరణ్, తదితరులున్నారు.



## సంగారెడ్డి జిల్లా నూతన ఎస్‌పిగా బాధ్యతలు స్వీకరించిన పరితోష్ పంకజ్

ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి: సంగారెడ్డి జిల్లా నూతన ఎస్పీగా పరితోష్ పంకజ్ పదవి భాధ్యతలను స్వీకరించారు. ఈ సంద ర్భంగా ఆయన పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈయన 2020 బ్యాచ్‌కు చెందిన ఐపిఎస్. స్వస్థలం ఆ రా పట్టణం బోజ్పూర జిల్లా, బీహార్ రాష్ట్రం. గతంలో భద్రాచలం ఆదనపు ఎస్పీగా భద్రాద్రి కొత్తగూడెం, ఓయస్‌డిగా భాధ్యతలు నిర్వర్తించారు. అనం తరం జిల్లా పోలీసు అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అధికారులు, సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ డ్యూటీ పరంగా, పర్సనల్ గా ఏలాంటి సమస్యలున్నా నేరుగా నా దృష్టికి తీసుకురావాలని, సిబ్బంది సంక్షేమానికి కట్టుబడి ఉంటానని అన్నారు. తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్ణీత సమ యంలో పూర్తి చేయాని సూచించారు. స్టేషన్‌కు వచ్చిన పిర్యాదిదా రులతో మర్యాదగా మాట్లాడాలని వారి సమస్యను ఓపిగ్గా విని సత్వర న్యాయం జరిగేలా చూడాలన్నారు. సివిల్ తగాదాలలో తల దూర్చకూడదని చట్టానికి అనుగుణంగా నడుచుకోవాలని అధికా రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఏ.సంజీవ రావ్, ఎ,ఓ.ఇ కళ్యాణి డిఎస్పీ లు రవీందర్ రెడ్డి, సత్తయ్య గౌడ్, రామ్ మోహన్ రెడ్డి, సురేందర్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, ఎఆర్ డిఎస్పీ నరేందర్, జిల్లా ఇన్స్పెక్టర్స్, సబ్ ఇన్స్పెక్టర్స్ సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.

## చిన్ననాటి స్నేహితుల ఆర్థికసాయం...



ప్రజాపక్షం/శివ్వంపేట : మండల పరిధిలోని పిల్లుట్ల గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ జోగు రాములు అనారోగ్యంతో గత వారం రోజుల క్రితం మృతిచెందగా 10వ తరగతి బ్యాచ్ విద్యార్థులు అంతకలసి అతని కుటుంబానికి రూ. 22,500 నగదును ఆర్థికస హాయంగా అందజేశారు. జోగు రాములు మృతిచెందడం బాధకర మని అన్నారు. ఈ కార్యక్రమంలో చింతస్వామి, ముంద్రాతి బాలేష్, గుర్రాల నెల్లురు, బొమ్మిరాల పద్మనాభం, కొత్తపేట లక్ష్మణ్, చింత బాలయ్య, పిల్లి కృష్ణ, పోతిరెడ్డిపల్లి లక్ష్మణ్, గుర్రాల గణేశ్ తదితరులు ఉన్నారు.

## ప్రసాద్‌గౌడ్ సేవలు చిరస్మరణీయం

ప్రజాపక్షం/శివ్వంపేట : స్వర్గీయ ప్రసాద్‌గౌడ్ చేసిన సేవలు చిర స్మరణీయమని హైకోర్టు సీనియర్ న్యాయవాది జిన్నారం పెద్దగౌని శివకుమార్‌గౌడ్ అన్నారు. సోమవారం గూడురు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ స్వర్గీయ ప్రసాద్‌గౌడ్ 20వ వర్ధంతి సంద ర్భంగా ఆయన విగ్రహానికి హైకోర్టు సీనియర్ న్యాయవాది శివకు మార్‌గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళి అర్పించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్గీయ ప్రసాద్‌గౌడ్ సర్పంచ్‌గా, ఎంపిటీసీగా పదవులు చేసి నిరుపేదలకు ఎంతో సేవ చేశార న్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా నేడు ప్రసాద్‌గౌడ్ పేరిట చారిటబుల్ ట్రస్టు ఏర్పాటు చేసి మండలంలో ఎన్నో సేవ కార్యక్రమాలు చేస్తున్నామని గుర్తుచేశారు. మండలంలోని గూడురు, పాంబండ, చండి, తిమ్మాపూర్ గ్రామాలలోని పాఠశా లల విద్యార్థులకు పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేయడం జరిగింద న్నారు. మునుముందు మరిన్ని సేవ కార్యక్రమాలు కొనసాగిస్తా మని తెలిపారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ స్వరాజ్యలక్ష్మి శ్రీని వాస్‌గౌడ్, వజ్జ హనుమంతు, కొంతాన్‌పల్లి సత్యనారాయణగౌడ్, వంజరి కొండల్, అర్జున్, సాయికిరణ్, భాస్కర్ ఉన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి..

ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి: ప్రజావాణిలో స్వీకరించిన దరఖా స్తులను సత్వరమే పరిష్కరించాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి అధికారులను ఆదేశించారు.సోమవారం సమీ కృత జిల్లా సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దరఖాస్తులను అధికారులు స్వీకరించారు.ఈ సంధర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు ప్రజావాణి కార్యక్రమంలో అందజే సిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే పరిష్కరించాని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్‌వో నాగరాజమ్మ,డిఆర్డీవో జయ దేవ్ ఆర్య,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు మందలించారని యువకుడు ఆత్మహత్య

ప్రజాపక్షం/జగదేవ్‌పూర్: పని చేయకుండా గ్రామంలో జులాయిగా తిరుగుతున్న యువకుడుని తల్లి దండ్రులు మందలించారని మనస్థాపానికి గురై ఓ యువకుడు ఉరి వేసుకోని ఆత్మ హత్యకు పాల్పడిన సంఘన జగదేవ్ పూర్ మండల పరిధిలోని గొల్లపల్లిలో చోటు చేసు కుంది. గ్రామస్థులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కొడకండ్ల సత్తయ్య, అమృత దంపతులకు ముగ్గురు కుమారులు ఉన్నారు. చిన్న కుమారుడు కిరణ్(20) గ్రామంలో హౌస్ వైరింగ్, ఎలక్ట్రీషన్ గా పని చేస్తూన్నారు. కాగా కొద్ది రోజులుగా కిరణ్ పనికి వెళ్లకుండా ఇంటి వద్దనే తిరుగుతు న్నారు.ఆదివారం తల్లి దండ్రులు మందలించడంతో మనస్థాపానికి గురైన యువకుడు జగదేవ్‌పూర్‌లోని కాళేశ్వరం కాలువ సమీపంలో ఉన్న చెట్టుకు ఉరి వేసు కోని ఆదివారం రాత్రి ఆత్మ హత్యకు పాల్పడినదట్లు వారు తెలిపారు. ముందు గానే కిరణ్ తన స్నేహితులకు ఫోన్ చేసి నేను ఆత్మ హత్య చేసుకుంటున్నానని చెప్ప దంతో తోటి మిత్రులు వద్దని వారించి సంఘటన స్థలంకు చేరుకోని చూసే సరికి కిరణ్ చెట్టుకు ఉరి వేసు కోని వేలాడుతూ కనిపించడంతో కిందికి దించి చూడగా అప్పటికే అతడు మృతి చెందినట్లుగా వారు తెలిపారు. ఈ మేరకు మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని మృత దేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చంద్రమోహన్ తెలిపారు.

## రక్త, అవయవదానాలపై ప్రచారం ముమ్మరం చేయాలి

ప్రజాపక్షం/రామాయంపేట: రక్త, అవయవదానాలపై ప్రజ లకు విస్తృతంగా ప్రచారం చేయాలని లయన్స్ క్లబ్ ఇంట ర్నేషనల్ జిల్లా 320డి గవ ర్నర్ నగేష్ పంపాటి అన్నారు. ఆదివారం రాత్రి హైద్రాబాద్ లోని రాగి కన్వెన్షన్ లో లయన్స్ జిల్లా 320డి 19వ డిస్ట్రిక్ట్ కన్వెన్షన్‌లో రామా యంపేట లయన్స్ క్లబ్ చార్టర్ సభ్యులు రాజశేఖర్‌రెడ్డి రూపొందించిన 18వ రక్త, అవయవదాన గోడపత్రికను ఆయన ఆవిష్కరించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ గత కొంత కాలంగా రక్త, అవయవదాన ప్రచారానికి తీవ్రంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. అవ యవదాన ప్రాముఖ్యతను పొందిందని, ఎంత ప్రచారం చేసిన దాతలు ముందుకు రావడంలేదని విచారం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో లయన్స్ ఇంటర్‌నేషనల్ డైరె క్టర్ బాబురావు, సునీల్‌కుమార్, అమర్నాథ్‌రావు, ఎలెక్ట్ గవర్నర్ విజయలక్ష్మీ, ఫస్ట్ వైస్ గవర్నర్ డిచిపల్లి నర సింహరాజు, సూర్యనారాయణతో పాటు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం

ప్రజాపక్షం/ జగదేవ్‌పూర్: గత పది సంవత్స రాల బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో అభివృద్ధికి నోచుకోని గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, సిదిపేట జిల్లా డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. సోమవారం జగదేవ్‌పూర్ మండల పరిధిలోనిరం తిగుల్ లో రూ 20, లక్షల,అలిరాజ్ పేట గ్రామంలో రు. 15లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్ల నిర్మాణం కోసం భూమి పూజ నిర్వహించారు. ఈ సంధర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా అభి వృద్ధికి నోచుకోని గ్రామాలలో కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరి చేసిన నిధులతో సిసి రోడ్ల నిర్మాణంతో గ్రామాలను అద్దంగా మార్చనున్నట్లు తెలిపారు. గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా రేవంత్‌రెడ్డి సర్కార్ పని చేస్తుందన్నారు. పార్టీలకు అతీతంగా కాంగ్రెస్ పార్టీ గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తుందన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధే కాంగ్రెసు పార్టీ లక్ష్యంగా పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు రవీందర్‌రెడ్డి, స్థానిక నాయకులు మహేందర్‌రెడ్డి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం అందించిన యువకులు

ప్రజాపక్షం/పాలకుర్తి: మండలంలోని హార్యతండా గ్రామశివారు దాసుగూడెం తండాకు చెందిన స్వామి నాయక్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందడంతో ఆ కుటుంబానికి తండా యువకులు, గ్రామస్థులందరు కలిసి రూ.41,131 ఆర్థిక సహాయంతోపాటు 2 క్వింటాళ్ల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో కునుసోతు శ్రీరామ్, అనిల్, ప్రమిల్, రాజ్‌కుమార్, కుమార్, చందులాల్, చిరంజీవి, డాక్టర్ నాందేవ్, తది తరులు పాల్గొన్నారు

## ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు

ప్రజాపక్షం/రామాయంపేట: సావిత్రిబాయి పూలే 128వ వర్ధంతి వేడుకలను రామాయంపేట పట్టణంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్బంగా ఫౌండర్ అశ్విని శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజంలో అసమానత లమీద అలుపెరుగని పోరాటం చేసి మహిళా హక్కులను సాధించిన తొలితరం మహిళా ఉద్యమ కారిణి అని కొనియాడారు. అడపిల్లల చదువు కోసం నిరంతరం పాటుపడిన మహిళా చైతన్య మూర్తి అన్నారు. సమాజంలో రుగ్మతలను రూపు మాపడానికి అనేక ప్రయత్నాలు చేసిందని అలాంటి మహాత్ములు చూపిన బాటలో యువత నడుచుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో అబ్ర మైన గంగారాం, సుంకోజు దామోదర్, అల్లాడి వెంకటి, శశికాంత్, గుగులోతు సురేష్, రెడ్డమైన నరేష్, దేవుని రవి, పిట్ల శ్రీశైలం, పుట్టి శ్రీనివాస్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ కమిటీ ప్రమాణస్వీ-కారోత్సవంలో నీలం మధు

ప్రజాపక్షం/ పటాన్‌చెరు : బొంతపల్లి ఆలయ కమిటీ ప్రమాణస్వీకారోత్సవంలో నీలం మధు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నీలంమదు మాట్లా డుతూ తనను నమ్ముకున్న భక్తులకు ఆపదలో ఆదుకునే దేవుడు బొంతపల్లి వీరభద్ర స్వామి అని అన్నారు. సోమవారం నాడు పటాన్చెరు నియోజ కవర్గం గుమ్మడిదల మండలం బొంతపల్లి వీరభద్ర స్వామి నూతన ఆలయ కమిటీ ప్రమాన స్వీకారో త్సవానికి టీజీఐఐసి చైర్మన్ సంగారెడ్డి డీసీసీ అధ్య క్షురాలు నిర్మల జగ్గారెడ్డి ,ఇంచార్జీ కాట శ్రీనివాస్ గౌడ్‌తో కలిసి హాజరయ్యారు. ఆలయ కమిటీ అధ్యక్షుడిగా ప్రతాప్ రెడ్డి,తో పాటు ఆలయ కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సంద ర్భంగా నీలం మధు మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలో చూడ చక్కని ఆధ్యాత్మిక క్షేత్రం బొంత పల్లి వీరభద్ర స్వామి దేవాలయం అన్నారు. ఇక్కడ భక్తులు ఏదైనా కోరికలు కోరకుంటే స్వామి అను గ్రహంతో వెంటనే వారి కోరికలు ఫలిస్తాయని ప్రజలు నమ్ముతారని తెలిపారు. అంతటి మహత్తు గల దేవాలయ కమిటీ చైర్మన్ గా పదవీ భాధ్య తలు స్వీకరిస్తున్న ప్రతాప్‌రెడ్డితో పాటు ఆలయ కమిటీ సభ్యులు దేవాలయ అభివృద్ధికి పాటుపడా లని సూచించారు. దేవాలయ కమిటీకి తన మద్దతు ఎల్లవేళలా ఉంటుందని అందరం కలసిక ట్టుగా పనిచేస్తూ దేవాలయ అభివృద్ధిలో పాలుపం చుకుందామని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్ర మంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కాట సుదారాణి, పిసిసి కార్యదర్శి, శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పుట్ట నర్సింగ్‌రావు, వడ్డే కృష్ణ మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, నాయకులు చంద్రా రెడ్డి, తిరుమల వాస్, గారెల మల్లేష్, తుడుమ్ శ్రీని వాస్ , బిక్షపతి రెడ్డి, అలెటి శ్రీనివాస్ నర్సింలు, వీరేష్, నాగరాజు, సుంకరబోయిన మహేష్, బిక్ష పతి ,గుడి డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు చేయూత



**ప్రజాపక్షం/మంగపేట:** మండలంలో బుచ్చంపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త గడ్డం సంతోష్ గత వారం క్రిందట అనారోగ్యంతో ఆసుపత్రి లో చికిత్స పొందుతూ మృతి చెందాగా సోమవారం దశదిన కర్మలకు మంత్రి డాక్టర్ సీతక్క ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచన ప్రకారం కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు కార్యదర్శి కాటూరి నాగయ్య రాచకొండ సోమయ్య ఆధ్వర్యంలో సంతోష్ కుటుంబాన్ని పరామర్శించి నివాళులు అర్పించి ఐదు వేలు రూపాయలను ఆర్థిక సహాయం కుటుంబ సభ్యులకు అందజేసి కాంగ్రెస్ పార్టీ వారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చి ఓదార్చడం జరిగినది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ మాజీ సర్పంచ్ పగిడిపెల్లి వెంకటేశ్వర్లు, గడ్డం శ్రీహరి పల్లె శోభన్ బాబు, గడ్డం పరమేష్, ఎంపెల్లి సమ్మయ్య, జంగం భాను చందర్, ఎడ్ల నరేష్, పన్నాల కొండల్ రెడ్డి, నక్క శ్రీనివాస్, దార ధర్మయ్య, పగిడిపల్లి రవి పాల్గొన్నారు.

# గుడిసె వాసులకు తాగునీరు, కరెంట్ సౌకర్యాలు కల్పించాలి

**ప్రజాపక్షం/వాజేడు:** ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రానికి శివారులో గల గుడిసెవాసులకు త్రాగునీరు, విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం వాజేడు మండల కమిటీ ఆధ్వర్యంలో ఐటీడీఏ (ఏఓ)పాలన అధికారి రాజ్ కుమార్ కు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు జెజ్జరీ దామోదర్ మాట్లాడుతూ గత సంవత్సరంన్నర కాలం నుండి వాజేడు మండల కేంద్రానికి శివారులో గల మండపాక గ్రామ సమీప ప్రభుత్వ భూమిలో గోదావరి వరద ముంపు ప్రాంతాల బాధితులైన వివిధ గ్రామాలకు చెందిన ఆదివాసీలు, ఇతర పేద, నిరుపేదలు గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నారని, వారికి త్రాగేందుకు నీరు లేక చెలిమల నీరే దిక్కైందని, కరెంట్ సౌకర్యం లేక చిమ్మ చీకట్లో విషపురుగులతో సహవాసం చేస్తూ జీవిస్తున్నారని, వారికి కనీస అవసరాలైన త్రాగునీరు, కరెంట్ సమస్యలు పరిష్కరించాలని, పలుమార్లు అధికారులకు విన్నవించిన పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మండల అధికారులు గుడిసవాసుల్ని మనుషులుగా కూడా చిత్రీకరించడం లేదని, ప్రజల కనీస అవసరాలు తీర్చాల్సిన బాధ్యత కలిగిన అధికారులు వారిని చిన్నచూపు చూస్తూ వారి అవసరాలు తీర్చకుండా వెళ్ళగొట్టే ప్రయత్నం చేస్తున్నారని, అందులో భాగంగానే వారికి ఎటువంటి సౌకర్యాలు కల్పించడం లేదని ఆరోపించారు. పాలక ప్రభుత్వాలు, ప్రభుత్వ అధికారులు పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. గుడిసె వాసుల అవసరాలు తీర్చాలని ఆందోళనలో వినతి పత్రాలు ఇచ్చిన అధికారులలో చలనం లేదని, తక్షణమే గుడిసేవాసులకు కనీస అవసరాలైన త్రాగునీరు, కరెంట్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనియెడల గుడిసె వాసులందరినీ ఏకం చేసి పాదయాత్ర ద్వారా ఐటీడీఏ ను ముట్టడిచేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి గ్రామ సంఘం మండల నాయకురాళ్లు బొగ్గుల రామలక్ష్మి, నాగమణి, శారద, సోనియా ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో కోవర్టుల భరతం పడతాం



**ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి:** కాంగ్రెస్ పార్టీలోని కోవర్టుల భరతం పడతామని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో డిసిసి అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి, నియోజకవర్గ ఇంచారీజ హరికృష్ణ ఆధ్వర్యంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ దీ త్యాగాల చరిత్ర ఉందన్నారు. అబద్దాలు అసత్యాలు ప్రచారం చేయడం, దోచుకోవడం, దాచుకోవడం మాజీ సీఎం కేసీఆర్ కుటుంబానికి వెన్నతో పెట్టిన విద్య అని అన్నారు. గత ప్రభుత్వంలో కొండగట్టు, మసాయిపేట బాధితులను పరామర్శించని బీఆర్ఎస్ నాయకులు నేడు టన్నెల్ ప్రమాదం ఘటనపై రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ, 2లక్షల వరకు రైతు రుణమాఫీ, రైతు భరోసా పథకాలను అమలు చేసినట్లు తెలిపారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలను గడప గడపకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామి రాష్ట్ర ప్రభుత్వం నెరవేరుస్తుందని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో ప్రతి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయమే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ కష్టపడాలని సూచించారు. పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారికి నామినేటెడ్ పోస్టుల్లో ప్రధాన్య ఉంటుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఆపార్టీ నేతలతో అంటకాగిన పోలీసు అధికారిసురేందర్‌రెడ్డికి సంగారెడ్డిలో తిరిగి పోస్టింగ్ ఇవ్వడంపై మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి అభ్యంతరం వ్యక్తం చేశారు. సీఎం, ఇంటెలిజెన్స్ చీఫ్ దృష్టికి తీసుకెళ్తా న్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తానని తిరుపతిలో ప్రమాణం చేసిన మేరకు ఆ నాయకుడిని ఓడించడమే ధ్యేయమని స్పష్టం చేశారు. అసెంబ్లీ ఎన్నికల నాటికి నియోజకవర్గంలో సత్తా ఉన్న నాయకుడు ఉంటే సపోర్టు చేస్తా లేదంటే దంగల్‌లో నేనే దిగుతా అని పేర్కొన్నారు. సమావేశంలో గూదురి శ్రీనివాస్, నరుకుల శివప్ప, తాడూరి శ్రీనివాస్, ముద్దం లక్ష్మీ, బొమ్మల యాదగిరి, దేవులపల్లి యాదగిరి, అత్తు ఇమామ్ తదితరులు ఉన్నారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



**ప్రజాపక్షం/కొహెడ:** సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని కొహెడ ఎస్ఐ అభిలాష్ అన్నారు.సోమవారం శనిగరంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ అభిలాష్ మాట్లాడుతూ విద్యార్థులు ఒకరికొకరు చదువులో సహాయం చేసుకొని ఒక లక్ష్యం ఏర్పర్చుకొని దాని కనుగుణంగా కష్టపడి చదువుకోవాలన్నారు.బాల్య వివాహాలు చేసుకొని భవిష్యత్తును నాశనం చేసుకోవద్దన్నారు.సెల్‌ఫోన్స్ అవసరం మేరకు ఉపయోగించాలని, ఎవరు కూడా సైబర్ నేరాలకు గురికావద్దు అని, తెలియని వ్యక్తుల నుండి వచ్చే మెసేజ్‌లకు రెస్పాండ్ కావద్దని, బ్యాంక్ అధికారులము అంటూ ఎవరైన ఫోన్ చేసి అకౌంట్ వివరాలు అడిగితే చెప్పొద్దని, విద్యార్థులను ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ చేసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.మహిళలు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా షీటీమ్ నెంబర్ 8712667434 కాల్ చేయాలని సూచించారు.ఈ వయస్సులో ప్రేమ పెళ్లి అంటూ చెప్పే వారి మాటలు నమ్మవద్దని, తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తెరిగి చదువుకోవాలని, మనిషి జీవితాన్ని మార్చేది చదువు ఒక్కటేనని ఇష్టపడి చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ సరళ, అధ్యాపకులు, హుస్నాబాద్ షీటీమ్ బృందం సదయ్య, హెడ్ కానిస్టేబుల్, మహిళ కానిస్టేబుల్ ప్రశాంతి, కానిస్టేబుల్ కృష్ణ, పాల్గొన్నారు.

# ఆలయ ఇఓ, అధికారుల నిర్లక్ష్యం వల్లే తప్పిదాలు



**ప్రజాపక్షం/కొమురవెల్లి:** కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయ తాత్కాలిక సిబ్బంది ఫోన్ పే ద్వారా డబ్బులు వసూలు చేసి రూ.500 స్పెషల్ దర్శనం గుండా అక్రమంగా పంపుతున్నారని కొమురవెల్లి గ్రామ యువత ఆరోపించారు.గతంలో ఇలాంటి విషయాల్లో ఈవో జోక్యం చేసుకొని తగు చర్యలు తీసుకున్నారని గుర్తు చేశారు.విఐపి పాసులు కూడా ఇష్టారాజ్యంగా ఇస్తున్నారని, దీని వల్ల ఆలయ ఆదాయానికి గండి పడుతోందని తెలిపారు.చేతివాటం ప్రదర్శించిన తాత్కాలిక సిబ్బందిని వెంటనే విధుల నుంచి తొలగించి చర్యలు తీసుకోవాలన్నారు.కొమురవెల్లి ఆలయ ప్రాంగణంలోని డ్రైనేజీ ద్వారా మురుగు నీరు వల్ల భక్తులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే మురుగు నీరు నుంచి శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కొమురవెల్లి గ్రామ యువత ఏర్పుల మహేష్, సనాధి కరుణాకర్, ఉప్పల వంశీ, దొడ్ల ప్రవీణ్, గజ్జె వెంకటేష్, మ్యాకల నిఖిల్, భరత్, తదితరులు పాల్గొన్నారు.

# సుబ్రహ్మణ్య ఆలయం వద్ద నాగుపాము హల్ చల్



**ప్రజాపక్షం/కాళేశ్వరం:** నాగ దేవతలకు ఆరాధ్యుడైన సుబ్రమణ్య స్వామి ఆలయం వద్ద ఓ నాగుపాము పడగ విప్పి హల్ చల్ చేయడం చర్చనీయాంశమైంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం అనుబంధ ఆలయం మైన సుబ్రమణ్య స్వామి ఆలయ ప్రాంగణంలో సోమవారం భారీ పొడవు గల నాగుపాము సంచరించడం విశేషంగా మారింది. సుబ్రమణ్యస్వామి ఆలయం వద్ద నాగుపాము పడగ విప్పుకొని కదలకుండా అక్కడే చాలా సేపు నిలిచిపోవడం ఆసక్తికరంగా మారింది. నాగుపాము పడగ విప్పి ఉండటంతో తమ ఇష్ట దైవమైన సుబ్రహ్మణ్య స్వామికి మొక్కు చెల్లించుకుందనే సందేహాలను కొంతమంది భక్తులు వ్యక్తం చేయగా యాదృచ్ఛికంగా ప్రవేశించిన నాగుపాము ఆలయం వద్ద భక్తుల అలజడి కారణంగా ఎటూ కదలకుండా ఉండిపోయినట్లుగా మరికొందరు అభిప్రాయపడ్డారు. ఆలయం వద్ద పడగ విప్పిన నాగుపాము కొంత సమయం తర్వాత అక్కడ నుండి వెనుదిరిగి నవగ్రహ మంటపం మార్గం గుండా బయటికి వెళ్ళినట్లు ప్రత్యక్షంగా చూసిన భక్తులు తెలిపారు. కాగా సుబ్రమణ్య స్వామి ఆలయంలో నిత్యం భక్తులు కాల సర్ప దోషాలకు పరిహారంగా ప్రత్యేక పూజలు ఆచరించడం సర్వ సాధారణమైంది. ఏది ఏమైనా ఆలయం వద్ద నాగుపాము ప్రత్యక్షం కావడం విశేషంగా చెప్పకోవడం ఆసక్తి రేపింది.

# కొండాపూర్ నూతన ఎస్ఐగా భరత్ కుమార్ రెడ్డి

**ప్రజాపక్షం/కొండాపూర్:** కొండాపూర్ నూతన ఎస్ఐగా భరత్ కుమార్ రెడ్డి పదవి భాద్యతలు స్వీకరించారు. ఇతను ఇంతకు పూర్వం విఆర్ వికారాబాద్ ఎస్సైగా విధులు నిర్వహించారు. ప్రస్తుతం కొండాపూర్ ఎస్ ఐ గా ఉన్న హరిశంకర్ గౌడ్ హైదరాబాద్‌కు బదిలి అయ్యారు. ఈ సందర్భంగా నూతన ఎస్ ఐ భరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చూస్తానని ,మండలంలోని ప్రజలందరకి అందుబాటులో ఉంటూ పోలీసు స్టేషన్ కు వచ్చే పిర్యాదులకు సమన్వ న్యాయం చేస్తానని ,చట్ట వ్యతిరేఖ కార్యకలాపాలు నిర్వహించే వారిపై చట్టరీత్య కఠిన చర్యలు తీసుకుంటానని అన్నారు.

# ప్రజల కోసం పనిచేస్తే మాపై నిందలు వేయడం సరికాదు

**ప్రజాపక్షం/టేకుమట్ల:** వ్యక్తిగత స్వార్థం కోసం కాకుండా ప్రజల కోసం పనిచేస్తున్నామని బీఎస్పి జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్ అన్నారు. ఈ సందర్భంగాప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, మండలంలో, జిల్లాలో అనేక అక్రమ దందాలు మూడు పువ్వులు ఆరుకాయలు గా వెలుగుందుతున్నాయని అన్ని అక్రమ దందాలను అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని గత కొన్ని రోజులుగా అనేక పోరాటాలు చేస్తున్నామని అన్నారు. భూపాలపల్లి శాసనసభ్యులు, అధికారులు స్పందించి వాటిని అరికట్టుటకు అనేక చర్యలు తీసుకున్నారని అందులో భాగంగానే కలికోట ఒడేడు మానేరు పైన వంతెన నిర్మాణం చేయాలని అక్రమ టోల్ ట్యాక్సీ రద్దు చేయాలని అధికారులకు వినతిపత్రం అందజేశామని తెలిపారు. కొన్ని పత్రికలు ఇట్టి దందాను గుర్తించి అరికట్టే విధంగా కథనాలు రాశారని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. వారి కథనాల మూలంగా అధికారులు టోల్ టాక్స్ రద్దు చేశారని అక్రమ వసూళ్లకు అలవాటుపడ్డ వ్యక్తులు రోడ్డును జెసిబి తో ధ్వంసం చేశారని ఇంత జరుగుతున్న ఒకటి రెండు పత్రికలు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న వ్యక్తులకు వత్తాసు పలికే విధంగా కథనాలు రాశారని పత్రికలకు ప్రజలకు వారిదిలా ఉండాలని, ప్రయాణికుల బాధలను అర్థం చేసుకొని వెంటనే రోడ్డు గుంతలు పూడ్చి వేయించిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కసరవేణి కుమార్ యాదవ్, కార్మిక విభాగం మండల అధ్యక్షులు నేరెళ్ల రామకృష్ణ గౌడ్ పాల్గొన్నారు.

# బస్సు సౌకర్యం కల్పించండి

**ప్రజాపక్షం/టేకుమట్ల:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి నుండి నవాబ్ పేట, సుబ్బక్క పల్లి ,సోమనపల్లి ,అంశాపూర్ గ్రామాల మీదుగా పరకాల ఆర్టీసీ డిపో నుంచి బస్సు నడిపించాలని బీజేపీ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గుర్రపు నాగరాజు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పరకాల నుంచి మొగుళ్ళపల్లి, నవాబుపేట ,అంకుశపూర్ మీదుగా దగ్గరగా ఉంటుందని అన్నారు. ఇంతకు ముందు నడిచిన బస్సును ఆపివేయడం వల మండలంలోని ప్రజలందరూ తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక నవాబుపేట నుండి ్ధండి మండల కేంద్రం వరకు డబల్ రోడ్డు మంజూరు చేయించి రోడ్డు పనులు పూర్తి అయ్యి రెండు నెలలు దాటుతున్న బస్సు సౌకర్యం లేకపోవడంతో రవాణా దారులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకుడు చిలుక మహేందర్, గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి పోతన వేణి స్వామి, సోమన్ పల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు మంద వెంకటేష్, గ్రామ కోశాధికారి అబ్బేంగుల రమేష్, హరీష్, చీకటి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# గృహప్రవేశానికి హాజరైన నాగజ్యోతి

**ప్రజాపక్షం/మంగపేట :** మంగపేట మండలం రాజుపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ మంగపేట పార్టీ మండల ఉపాధ్యక్షులు ఎడ్లపల్లి నర్సింహారావు నూతన గృహప్రవేశ వేడుక కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలియజేసిన బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ జెడ్పి మాజీ చైర్మన్ బడే నాగజ్యోతి జగదీష్, దంపతులు వీరి వెంట మంగపేట మండల పార్టీ అధ్యక్షులు కుదుముల లక్ష్మి నారాయణ, తాటి కృష్ణ, తుమ్మ మల్లారెడ్డి, పాక్స్ వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్, బడిశా నాగారమేష్, నూతిలకంటి ముకుందం చదలవాడ సాంబశివరావు, కర్రీ శ్యాంబాబు, కొమరం ధనలక్ష్మి, ఉడుగుల శ్రీనివాస్, చల్ల గురుగుల తిరుపతి, ఏండి హుస్సేన్, రాజసాహెబ్, నిమ్మగడ్డ ప్రవీణ్, కర్రీ శ్రీను, బీసు సాంబయ్య, మండల సోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి పాల్గొన్నారు.

# ఈ నెల 26న ఢిల్లీలో జరిగే ధూంధాంకు కదలి రండి



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పోటోను కరెన్సీ నోటుపై ముద్రించాలని డిమాండ్ చేస్తూ కరెన్సీపై అంబేద్కర్ పోటో సాధన సమితి ఆధ్వర్యంలో ఈ నెల 26న ఢిల్లీలో జరిగే ధూంధాం కార్యక్రమానికి తెలంగాణ నుండి భారీ సంఖ్యలో తరలి రావాలని పోటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు జేరిపోతుల పరశురామ్ పిలుపునిచ్చారు. జనగామలోని జూబ్లీ గార్డెన్‌లో సోమవారం గట్టగల్ల సంజీవ అధ్యక్షతన కార్యక్రమం నిర్వయించారు. ఈ సందర్భంగా డాక్టర్ పరశురామ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 1921లో ఇంపీరియల్ బ్యాంక్ కుప్పకూలినప్పుడు రూపాయి దాని పరిష్కారం కోసం పుస్తకాన్ని వ్రాసి బ్రిటీష్ ప్రభుత్వానికి ఇవ్వడం జరిగిందన్నారు. అందులో భాగంగానే 1935లో రిజర్వ్ బ్యాంక్ ఏర్పాటు చేశారని, బ్యాంక్ ఏర్పాటుకు కృషి చేసి అంబేద్కర్ పోటోను కరెన్సీపై పెట్టాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఇప్పటికే అనేక మందికి విజ్ఞప్తి చేయడంతో పాటు ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద ఆందోళనలు చేశామని, పలువురు ఎంపిలు సైతం లేఖలు ఇచ్చారన్నారు. అందులో భాగంగానే ఢిల్లీ కేంద్రంగా ధూంధాం కార్యక్రమం నిర్వయించడం జరుగుతుందన్నారు. ఢిల్లీకి పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కరెన్సీపై అంబేద్కర్ పోటో సాధన సమితి జిల్లా అధ్యక్షులు పులి శేఖర్, పిడుగు అశీర్వాదం, తిప్పారపు ప్రసాద్, తాళ్లపల్లి ఎల్లేష్, గడ్డం రాజు, పిన్నింటి రత్నం, బానోతు గణేష్, పన్నీరు శ్రీనివాస్, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి:** ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తమ సమస్యలను జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్‌తో కలిసి జిల్లా కలెక్టర్ వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజలు ప్రజావాణి కార్యక్రమం ద్వారా అందజేసిన ఫిర్యాదులను పరిశీలించి అర్జీల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులను ఆదేశించారు. జిల్లాలోని వివిధప్రాంతాల నుండి వచ్చిన మొత్తం 54దరఖాస్తులను తీసుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డిఆర్ఓ నాగరాజమ్మ, డిఆర్డీవో జయదేవ్ ఆర్యా తదితరులు ఉన్నారు.

## అన్ని రంగాలలో రాణిస్తున్న మహిళలు

**ప్రజాపక్షం/జఫర్‌గఢ్:** ఆకాశంలో సగం, అవకాశాల్లోను మహిళలు సగం ఉండేలా చైతన్యం కావాలని గెజిటెడ్ హెచ్ఎం మంగు జయప్రకాశ్ అన్నారు. మండలంలోని హిమ్మత్‌నగర్ ఉన్నత పాఠశాలలో సోమవారం నాడు మహిళా దినోత్సవం, సావిత్రిబాయి పూలే వర్ధంతిని పురస్కరించుకుని పాఠశాల మహిళా టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందిని, సర్వీస్ పర్సన్‌ను, మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీ కుక్, హెల్పర్‌లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి హెచ్ఎం మంగు జయప్రకాశ్ మాట్లాడుతూ మానవజాతి ప్రగతికి, పురోగమనానికి మహిళా సాధికారత, స్వావలంబన మాత్రమే దారి చూపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గాదె వెంకట స్వామి, వెంగల జితేందర్, పీడీ భూక్య వంశీకృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేత్రదానం చేసిన గూడూరు ప్రేమలత దేవి

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** మరణానంతరం నేత్రదానం చేసి ఇరువురు అంధులకు చూపు ప్రసాదించిన గూడూరు ప్రేమలత దేవి ధన్యజీవి అని లయన్స్‌క్లబ్ ఆబాద్ అధ్యక్షుడు డా.పి నాగేశ్వరరావు అన్నారు. పట్టణానికి చెందిన దివంగత విశ్రాంత ఉపాధ్యాయుడు గూడూరు విద్యాసాగర్‌రావు సతీమణి ప్రేమలత ఇటీవల మృతిచెందగా కుటుంబ ఆబాద్ క్లబ్ సభ్యుల ప్రోత్సాహం, కుటుంబ సభ్యుల అనుమతితో నేత్రదానం చేయడంతో ఇరువురికి చూపులబించింది. దీంతో ఆబాద్ అధ్యక్షుడు నాగేశ్వరరావు వారి కుటుంబ సభ్యులకు ఐ బ్యాంక్ వారు ఇచ్చిన ధృవపత్రాలను అందజేశారు.

## యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక

**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీని, బుట్టిరెడ్డి రాజా రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకుల,ఆధ్వర్యంలో సోమవారం ఎన్నుకోవడం జరిగింది. గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా, దాసరి కిషోర్, ఉపాధ్యక్షులుగా, కడవెరుగు ప్రవీణ్, ప్రధాన కార్యదర్శిగా, ప్యాట రాజు కార్యదర్శులుగా, పగిడిపల్లి ప్రసాద్, బోయిని లక్ష్మణ్, సోషల్ మీడియా ప్రతినిధి గట్ట గల్ల బాబు, కార్యవర్గ సభ్యులుగా, ఫ్యాట నరేష్, బిర్రె మల్లేష్, లింగాల శ్రీనాథ్, ఎద్ల సతీష్, గడ్డం రాజు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో, మాజీ ఎంపీటీసీ, కే మెడీ, బిక్షపతి, మంద శ్రీధర్ రెడ్డి, బెజ్జం ఆంజనేయులు, పడదే రాజశేఖర్, పడిదే కిషన్, బోయిని జంపన్న, కడకంచి రవి, కూడి వెంకటేష్, కుంటి రామచందర్, మేడ రవి, గట్ట గల్ల కృష్ణ, నక్క యాకయ్య, పడిదే నర్సయ్య, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

## బాధితులను పరామర్శించిన ఝాన్సిరెడ్డి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండలంలోని దర్దేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు జలగం కుమార్ అనారోగ్యంతో బాధపడుతుండడంతో కుమార్‌ను కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సిరెడ్డి సోమవారం పరామర్శించారు. అదేవిధంగా తీగారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పోగు శ్రీనివాస్ తల్లి గోపమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందడంతో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆమె వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, నాయకులు భార్గవ్, శ్రీనివాస్, ఆదినారాయణ, ఐలేష్, దండయ్య, రాఘవరావు, యాకాంతరావు, తదితరులున్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ అధికారులకు సూచించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 45 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. జిల్లా లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అదనపు కలెక్టర్ స్వీకరించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దరఖాస్తులు పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలన చేస్తూ పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## సావిత్రిబాయి పూలే గొప్ప సంఘసంస్కర్త



**ప్రజాపక్షం/చిట్యాల:** మహిళలను విద్యతో చైతన్యపరిచిన గొప్ప సంఘసంస్కర్త సావిత్రి బాయి పూలే అని అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య అన్నారు. మండల కేంద్రంలోని ముఖ్య కూడలిలో సోమవారం మండల ఏవై ఎస్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఘనంగా నిర్వహించారు. అనంతరం పుల్ల మాట్లాడుతూ ప్రజలు అమాయకత్వం తో బానిసలుగా బ్రతుకులు బ్రతుకుతున్న వారిని చూసి మొదటిగా పాఠశాలను ఏర్పాటు చేసి స్త్రీలతో పాటు ప్రజలకు విద్యను అందించిన గొప్ప సంఘ సంస్కర్తని, మహిళల హక్కుల కోసం సమాజంలోని రుగ్మతలను రూపుమాపడానికి విశేష కృషి చేసిందని, ఆమె సేవలు ప్రజలు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ జయప్రద, మండలంలోని పలు పాఠశాలల్లో ఉపాధ్యాయులు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి గుర్రపు రాజేందర్, ఎమ్మార్పీఎస్ కళాకారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్ల ప్రతాప్, అంబేద్కర్ యువజన సంఘం మండల నాయకులు సరిగొమ్ముల రాజేందర్, పాముకుంట్ల చందర్, శీలపాక ప్రణీత్, దాసారపు సాంబయ్య, మహిళలు తదితరుల పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్‌పై అవగాహన సదస్సు



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** భూపాలపల్లి జిల్లా పరిధిలోని సబ్ రిజిస్ట్రర్ కార్యాలయంలో ఎల్ఆర్ఎస్ 20 20 అప్లికేషన్లపై స్థానిక రియల్టర్లు, ఏజెంట్లు దస్తావేజుల లేఖరులుకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంలో సబ్ రిజిస్ట్రర్ రాము, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ టిపిఒ సునీల్ కుమార్లు మాట్లాడుతూ, ఎల్ఆర్ఎస్ 20 20 లో అప్లికేషన్లు పెట్టుకున్న వారు మార్చి 31 వరకు 25 రాయితీ ప్రభుత్వం కల్పిస్తున్నందున ప్లాట్ల యజమానులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఎల్ఆర్ఎస్ 20 20 లో అప్లై చేయనివారు సేల్ డిడి సమయంలో ఎల్ఆర్ఎస్, రిజిస్ట్రేషన్ ఫీజు సబ్ రిజిస్ట్రర్ కార్యాలయంలో చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోగలరని తెలిపారు. ఈ సందర్భంగా రియల్టర్లు వారి వారి అనుమానాలకు ప్రభుత్వం కల్పించే అవకాశాలను రిజిస్ట్రేషన్ విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సబ్ రిజిస్ట్రర్ రాము, టిపిఒ సునీల్ కుమార్, రియాల్టర్లు అలుగం సుధాకర్, సరిగంటి రమేష్, డాక్యుమెంట్ రైటర్లు ప్రకాష్ రావు, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రఘునాథపల్లి పోలీస్ స్టేష-న్‌ను సందర్శించిన వరంగల్ పోలీస్ కమిషనర్

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** రఘునాథపల్లి పోలీస్ స్టేషన్‌ను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీతిసింగ్ సోమవారం సందర్శించారు. అందులో భాగంగా పోలీస్ స్టేషన్ పరిసరాలతో పాటు రికార్డ్ గదులను పరిశీలించి పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల సమాచారం, స్టేషన్ విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది వివరాలను సీపీ అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో మొక్కల పెంపకంపై సిబ్బందిని సీపీ అధికారులను అభినందించారు. సీపీ వెంట వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఘనపూర్ ఏసీపీ భీం శర్మ, రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## పూలే వర్ధంతి వేడుకలు

**ప్రజాపక్షం/పాలకుర్తి:** సామాజిక న్యాయం, మహిళా హక్కుల సాధనకు జీవితాన్ని అంకితం చేసిన సావిత్రీబాయి పూలే వర్ధంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, పాల్గొన్నారు.

## సేవాభావం ఉంటే ప్రజాదరణ లభిస్తుంది

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** వృత్తిలోగాని, ప్రవృత్తిలోగాని సేవాభావంతో పనిచేస్తే ప్రజాదరణ తప్పకుండా లభిస్తుందని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర పూర్వ అధ్యక్షుడు డా. డి లవకుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం ఉదయం పట్టణంలోని బస్టాండ్ చిన్నగేట్ సమీపంలో డా. రంజిత్‌కుమార్, డా. విజ్ఞశ్రీ దంపతులు నెలకొల్పిన రంజిత్ న్యూరో కేర్ సెంటర్, నవ్య స్కిన్ క్లినిక్‌లను లవకుమార్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ నాయకులు రాజమౌళి,రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.